WANTED
స్టాఫ్ రిపోర్టర్లు & విలేకర్లు కావలెను
చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలు ప్రధాన కేంద్రంగా వెలువడుతున్న
స్వర్ణసాగరం దినపత్రికలో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు
జిల్లా కేంద్రాలలో స్టాఫ్ & రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణాలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం, అర్హతను భట్టై ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి : 94403 52036,9949329705

మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

RNI: APTEL/2020/79173 జాతీయ తెలుగు దినపత్రిక

www.swarnasagaram.com

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 109 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | మంగళవారం 9 జూన్ 2026 | వెల : 2-00



## ఇజ్రాయెల్ పై చర్యలు నిలిపివేస్తున్నాం

- ఇరాన్ కీలక ప్రకటన
- ఇరు దేశాల మధ్య క్షిపణి దాడులు జరిగిన కొన్ని గంటల్లోనే నిర్ణయం
- లెబనాన్‌లో దాడులు కొనసాగిస్తే తీవ్ర పరిణామాలుంటాయని ఇరాన్ హెచ్చరిక
- ఉద్రిక్తతలు తగ్గడంతో అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల స్పందన
- అమెరికా జోక్యంతో కాల్పుల విరమణకు ఇరుపక్షాలు అంగీకారం

2



## జూలైలో భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం

- కేంద్రమంత్రి పీయూష్ గోయెల్
- గత కొన్ని వారాలుగా ఇరుదేశాల ఉన్నతాధికారుల మధ్య చర్చలు ఊపందుకున్నాయి
- అందరూ ఊహించిన దానికంటే ముందే ఒక మంచి నిర్ణయం వెలువడే అవకాశం ఉంది
- ప్రస్తుతం చర్చలు సానుకూలంగా సాగుతున్నప్పటికీ కొన్ని సవాళ్లు ఇంకా ఎదురవుతూనే ఉన్నాయి




# కేంద్రంపై సమరమే

- విపక్ష 'ఇండియా' కూటమి నిర్ణయం..
- 'ఎస్ఐఆర్'లో అక్రమాలపై సీజేఐకి లేఖ రాయాలని నిర్ణయం
- ఢిల్లీలో ప్రతిపక్ష కూటమి కీలక సమావేశం
- ప్రజా సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై విస్తృత చర్చ
- పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో కలిసికట్టుగా పనిచేయాలని నిర్ణయం
- ఇకపై రెండు నెలలకోసారి కూటమి భేటీ.. తదుపరి భేటీ హైదరాబాద్‌లో..
- ఐక్యతను బలోపేతం చేసుకోవాలి: ఖర్గే

## విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్

స్వర్ణసాగరం న్యూఢిల్లీ

నరేంద్ర మోదీ ప్రభుత్వంపై విపక్ష 'ఇండియా'కూటమి సమరశంఖం పూరించింది. మోదీ సర్కార్ ప్రజా వ్యతిరేక విధానాలు, రాజ్యాంగంపై జరుగుతున్న దాడులను గట్టిగా తిప్పికొట్టాలని, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాటం సాగించాలని నిర్ణయించింది. నీట్, సీబీఎస్ఈ పరీక్షల నిర్వహణలో అవకతవకలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని కూటమి నేతలు ఏకగ్రీవంగా డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ముసుగులో సాగుతున్న ఓట్ల లూటీపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాయాలని నిర్ణయించారు. ఇండియా కూటమి సమావేశం రెండేళ్ల విరామం తర్వాత సోమవారం ఢిల్లీలోని కానిస్టిట్యూషన్ క్లబ్‌లో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జరిగింది. కేంద్ర దర్యాప్తు సంస్థల దుర్విని యోగం, నిరుద్యోగం, పెరుగుతున్న ధరలపై భవిష్యత్ పోరాట కార్యాచరణపై రెండున్నర గంటలపాటు సుదీర్ఘంగా చర్చించారు. విపక్షాల ఐక్యతను చాటుతూ - మిగతా3లో



## ఆంధ్రా పేపర్ మిల్స్‌కు షోకాజ్ నోటీసులివ్వండి

- అధికారులకు పవన్ ఆదేశం
- గోదావరి నది కాలుష్యంపై సమీక్ష
- నిర్దేశిత పరిమాణం కంటే ఎక్కువ రసాయనాలు కలుస్తున్నాయని నివేదికలో వెల్లడి
- ఆంధ్రా పేపర్ మిల్స్‌కు షోకాజ్ నోటీస్ ఇవ్వాలని ఆదేశించిన పవన్

2

# 2027 నాటికి భూ రికార్డులు క్లీన్

- సిద్ధాంతంలో సీఎం చంద్రబాబు
- పశ్చిమ గోదావరి జిల్లా సిద్ధాంతంలో 'మీ భూమి - మీ హక్కు' సభ
- 2027 నాటికి రాష్ట్రంలోని భూ రికార్డులన్నింటినీ ప్రక్షాళన
- కరెన్సీ నోట్ల తరహా భద్రతా ప్రమాణాలతో కొత్త పట్టాదారు పాస్‌బుక్‌ల జారీ
- గొడ్డలి పట్టుకునే వారికి నాగలి పట్టే రైతుల కష్టాలు తెలియవంటూ తీవ్ర విమర్శలు
- కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో సంక్షేమం, అభివృద్ధిని సమంగా అందిస్తున్నామని వెల్లడి



అమరావతి, స్వర్ణసాగరం

పశ్చిమ గోదావరి జిల్లా సిద్ధాంతంలో సోమవారం నిర్వహించిన 'మీ భూమి - మీ హక్కు' సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ప్రకటనలు చేశారు. 2027 నాటికి రాష్ట్రంలోని భూ రికార్డులన్నింటినీ ప్రక్షాళన చేసి, ప్రతి రైతు చేతిలో తప్పులు లేని పట్టాదారు పాస్‌బుక్ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో భూ రికార్డుల నిర్వహణలో జరిగిన అవకతవకల కారణంగా రాష్ట్రంలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని, పచ్చని గోదావరి జిల్లాల్లో సైతం భూవివాదాలకు ఆజ్యం పోశారని ఆయన ఆరోపించారు. రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్‌బుక్‌ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. గత ప్రభుత్వ నిర్వాకాల వల్ల భూ రికార్డులు పూర్తిగా తారుమారయ్యాయని, ప్రభుత్వ ఆధీనంలో ఉండాల్సిన కీలక సమాచారాన్ని ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే ప్రయత్నం చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబు విమర్శించారు. ప్రజా - మిగతా3లో

## సంక్షోభం వల్లే ఎల్‌పీజీ ధరల పెంపు అనివార్యమైంది

- కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి
- ఇటీవలే పెరిగిన గృహ వినియోగ వంట గ్యాస్ (ఎల్‌పీజీ) ధర
- ఈ పెంపుపై కేంద్ర ప్రభుత్వం కూడా బాధపడుతోందన్న కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి

2





# మృత్యువలయంగా విశాఖ స్టీల్ ప్లాంట్!

- విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఘోర ప్రమాదం
- 9 మంది దుర్మరణం
- స్టీల్ ప్లాంట్‌లో ఎస్ఎంఎస్-2, ఎస్‌టీసీ-3 హీట్ ఎఫ్‌జీలో ప్రమాదం
- ప్రమాద ఘటనపై అధికారులతో మాట్లాడిన సీఎం చంద్రబాబు

అమరావతి, స్వర్ణసాగరం

విశాఖ స్టీల్ ప్లాంట్‌లో తాజాగా జరిగిన ప్రమాదం మరోసారి భద్రతా ప్రమాణాలపై చర్చకు దారితీసింది. అయితే విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ప్రమాదాలు జరగడం ఇదే మొదటిసారి కాదు. కొన్ని దశాబ్దాలుగా ప్లాంట్‌లో ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. వివిధ విభాగాల్లో జరిగిన ప్రమాదాల్లో పలు కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపాయి. ప్రధానంగా గ్యాస్ లీకేజ్, పేలుళ్లు, ద్రవ లోహం లీకేజ్ వంటి ఘటనలు జరుగుతూనే ఉండటంతో విశాఖ స్టీల్ ప్లాంట్‌లో కార్మికుల భద్రత ప్రశ్నార్థకరంగా మారింది. తాజాగా విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో దాదాపు 9 మంది ప్రాణాలు కోల్పోయారు. మరికొంతమంది తీవ్రంగా గాయపడగా, పలువురు లోపల చిక్కుకున్నట్లు సమాచారం. ఈ దారుణం వెనుక భద్రతా వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. ప్రాథమిక జాగ్రత్తలు తీసుకోకపోవడంతోనే ఇంతటి దారుణం చోటు చేసుకుందనే వార్తలు వస్తున్నాయి. అయితే ఈ ఘటన 2012లో విశాఖ స్టీల్ ప్లాంట్‌లో జరిగిన ఘోర దుర్ఘటనకు గుర్తుకుతెచ్చింది. - మిగతా3లో

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక
RNI No : APTEL/2020/15906



# పౌరహిత్యాన్ని బ్రాహ్మణ కులవృత్తిగా గుర్తించాలి

## - ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య డిమాండ్

స్వర్ణసాగరం విజయవాడ

పౌరహిత్యాన్ని బ్రాహ్మణ కులవృత్తిగా అధికారికంగా గుర్తించి, పురోహితుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తక్షణమే అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. కూటమి ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు వెంటనే జీవో జారీ చేసి పురోహితులకు భరోసా కల్పించాలని కోరింది. నగరంలోని హోటల్ ఇలాపురం కాన్ఫరెన్స్ హాల్‌లో శ్రీ వేద విజ్ఞాన పరిషత్ చైర్మన్ దేవరకొండ బాలసుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో నిర్వహించిన బ్రాహ్మణ మేధావుల సదస్సులో ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు బ్రహ్మశ్రీ యామిజాల నరసింహమూర్తి మాట్లాడుతూ పౌరహిత్యాన్ని బ్రాహ్మణ కులవృత్తిగా గుర్తించాల్సిన అవసరాన్ని మేధావులకు వివరించారు.



ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి హాజరైన మేధావులు పురోహితులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అర్థం చేసుకుని సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు తెలిపారు. రాష్ట్రంలో సుమారు రెండు లక్షల మంది పురోహితులు ఆర్థిక, సామాజిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఇతర కులవృత్తులకు ప్రభుత్వం ప్రత్యేక పథకాలు, ఆర్థిక సహాయం, సబ్సిడీలు అందిస్తున్నప్పటికీ పౌరహిత్యాన్ని మాత్రం గుర్తించకపోవడం వివక్షకు దారితీస్తోందని విమర్శించారు. బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా అమలు చేస్తున్న 'పురోహిత మిత్ర' రుణాలపై అధిక వడ్డీ, కఠిన నిబంధనల కారణంగా పురోహితులకు సరైన ప్రయోజనం అందడం లేదన్నారు. పురోహితులను ఉద్యోగుల రాజ్య బీమా (ఈఎస్ఐ) పరిధిలోకి తీసుకువచ్చి ఉచిత వైద్య సేవలు అందించాలని, గోదావరి పుష్కరాలతో పాటు ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో సమాఖ్య జారీ చేసే గుర్తింపు కార్డులను అధికారికంగా అనుమతించాలని డిమాండ్ చేశారు. 2024 ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని అమలు చేసి పౌరహిత్యాన్ని బ్రాహ్మణ కులవృత్తిగా గుర్తించడం ప్రభుత్వ నైతిక బాధ్యత అని సమాఖ్య ప్రతినిధులు స్పష్టం చేశారు.

## ఆరు నెలల్లో 30 శాతం పెరిగిన స్వచ్ఛ పారిశ్రామిక ప్రాజెక్టులు

**433 బిలియన్ డాలర్ల పెట్టుబడి అవకాశాలతో భారత్‌కు గ్లోబల్ గుర్తింపు**

స్వర్ణసాగరం విజయవాడ

స్వచ్ఛ పారిశ్రామిక రంగంలో భారతదేశం వేగంగా ముందుకు సాగుతూ ప్రపంచంలోనే కీలకమైన తక్కువ-కార్బన్ పరిశ్రమల కేంద్రంగా ఎదుగుతోందని తాజా గ్లోబల్ ప్రాజెక్ట్ ట్రాకర్ వెల్లడించింది. గత ఆరు నెలల్లో భారతదేశ స్వచ్ఛ పారిశ్రామిక ప్రాజెక్టుల పైప్‌లైన్ 30 శాతం పెరిగి సుమారు 433 బిలియన్ డాలర్ల పెట్టుబడి అవకాశాలకు చేరుకుందని పేర్కొంది. మిషన్ పాజిబుల్ పార్ట్‌నర్‌షిప్ విడుదల చేసిన నివేదిక ప్రకారం, ప్రాజెక్టుల సంఖ్య పరంగా భారత్ ప్రస్తుతం ప్రపంచంలో మూడో అతిపెద్ద స్వచ్ఛ పారిశ్రామిక ప్రాజెక్టుల పైప్‌లైన్‌ను కలిగి ఉంది. చైనా, అమెరికా తర్వాతి స్థానంలో భారత్ నిలిచింది. దేశవ్యాప్తంగా 11 రాష్ట్రాల్లో నాలుగు కీలక రంగాలకు చెందిన మొత్తం 65 ప్రాజెక్టులు అమలులో ఉన్నట్లు వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, గుజరాత్, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, రాజస్థాన్, మధ్యప్రదేశ్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో గ్రీన్ అమ్మోనియా, గ్రీన్ మెథనాల్, సుస్థిర విమాన ఇంధనం (ఎస్ఏఎఫ్), తక్కువ-కార్బన్ అల్యూమినియం రంగాల్లో ప్రాజెక్టులు అభివృద్ధి చెందుతున్నాయి. వీటిలో 49 ప్రాజెక్టులతో గ్రీన్ అమ్మోనియా రంగం ప్రధాన పాత్ర పోషిస్తోంది. కాకినాడలో ఏఎం గ్రీన్ అభివృద్ధి పనులు, పుడిమడకలో ఎన్టీపీసీ ప్రతిపాదనలు, ఒడిశాలో ఏసీఎంఈ గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టులు, ఇండియన్ ఆయిల్ సుస్థిర విమాన ఇంధన కార్యక్రమాలు, వేదాంత తక్కువ-కార్బన్ అల్యూమినియం ప్రాజెక్టులు ప్రధానంగా ఉన్నాయి. భారతదేశం తక్కువ ఖర్చుతో కూడిన పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని వినియోగించుకుని ప్రపంచ స్వచ్ఛ ఇంధన, తయారీ రంగాలకు కీలక కేంద్రంగా ఎదగగల సామర్థ్యం కలిగి ఉందని నిపుణులు అభిప్రాయపడ్డారు. విధానపరమైన మద్దతు, ఆర్థిక సహాయం, మార్కెట్ డిమాండ్ పెంపుతో ఈ ప్రాజెక్టులు ఆచరణలోకి వస్తే భారతదేశానికి దీర్ఘకాలిక పారిశ్రామిక ప్రయోజనం చేకూరుతుందని నివేదిక స్పష్టం చేసింది.

## రాజ్యసభ అభ్యర్థిగా సానా సతీష్ నామినేషన్ దాఖలు

అమరావతి, స్వర్ణసాగరం



తెలుగు దేశం పార్టీ తరఫున రాజ్యసభ ఎంపీ అభ్యర్థిగా సానా సతీష్ సోమవారం అమరావతి అసెంబ్లీ భవనంలో నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్. వనితా రాణికి ఆయన నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ నామినేషన్ ప్రక్రియలో కూటమి పార్టీల నేతలు పాల్గొని ప్రతిపాదకులుగా సంతకాలు చేశారు. రాజ్యసభ అభ్యర్థిగా సానా సతీష్ రెండు సెట్ల నామినేషన్లను సమర్పించడం విశేషం. ప్రతిపాదకులుగా చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, ఎమ్మెల్యేలు కన్నా లక్ష్మీనారాయణ, పంతం వెంకటేశ్వరరావు (నానాజీ), తంగిరాల సౌమ్య సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు ఎం. అఖిల్ కుమార్, పి. విజయ కుమారితో పాటు 20 సూత్రాల కార్యక్రమం అమలు చైర్మన్ లంకా దినకర్, కూటమి నేతలు జ్యోతుల వెంకట అప్పారావు (నెహ్రూ), వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), వరుపుల సత్యప్రభ, బండారు సత్యానందరావు పాల, తదితర నాయకులు కూడా హాజరయ్యారు.

## శ్రీ అమ్మవారి నిత్య అన్నదాన పథకానికి రూ.1.01,116 విరాళం

విజయవాడ, స్వర్ణసాగరం



సమాచార, ప్రజా సంబంధాల శాఖకు చెందిన వేమూరి ప్రసాద్, వెంకటలక్ష్మి దంపతులు తమ పదవీ విరమణ సందర్భంగా శ్రీ అమ్మవారి నిత్య అన్నదాన పథకానికి రూ.1,01,116 విరాళం అందజేశారు. తాడేపల్లి వాస్తవ్యులైన ఈ దంపతులు తమ పార్టీ అల్లుడు కృష్ణ, కుమార్తె సాయి సింధూర పేరు మీద ఈ విరాళాన్ని సమర్పించారు. ఆలయ అధికారులు, అర్చక స్వాముల సమక్షంలో భక్తిశ్రద్ధలతో శ్రీ అమ్మవారికి కానుకగా నిత్య అన్నదాన పథకానికి విరాళం అందజేశారు.

## ఆంధ్రా పేపర్ మిల్స్‌కు షోకాజ్ నోటీసులివ్వండి



గోదావరిలో కాలుష్యాన్ని వదులుతున్న అంధ్రా పేపర్ ?మిల్స్?కు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కాలుష్య నియంత్రణ మండలి అధికారులను ఆదేశించారు. ఇటీవల రాజమహేంద్రవరంలో గోదావరి నది కాలుష్యాన్ని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నాడు సేకరించిన నమూనాలను ప్రయోగశాలలో పరీక్షించిన అనంతరం వచ్చిన నివేదికలన పవన్ పరిశీలించారు. ఆపై ఈ నివేదికలపై రాజమహేంద్రవరం జిల్లా అధికారులతో వర్చువల్?గా సమీక్ష నిర్వహించారు. నిర్దేశిత పరిమాణం కంటే భారీ స్థాయిలో ప్రమాదకర రసాయనాలు గోదావరిలో కలుస్తున్నట్లు నివేదికలో తేలిందన్నారు. ఇంత జరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. నెలకు ఒకసారి నమూనాలు సేకరిస్తున్నట్లు అధికారులు బదులు ఇచ్చారు. మరి అలాంటప్పుడు ఇంత కలుషితమవుతుంటే చర్యలు ఎందుకు తీసుకోలేదని పవన్ అధికారులను అడిగారు. ఏం చేస్తున్నారు?: అంతేకాకుండా వెంటనే ఆంధ్ర పేపర్ మిల్స్ యాజమాన్యానికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని డిప్యూటీ సీఎం పవన్ ఆదేశించారు. పర్యవేక్షణ సరిగా చేయని రాజమహేంద్రవరం కార్పొరేషన్?కు సైతం నోటీసులు ఇవ్వాలని కాలుష్య నియంత్రణ మండలి అధికారులను పవన్ ఆదేశించారు. గోదావరి పుష్కరాలు పరిశుభ్రమైన వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులకు పవన్ స్పష్టమైన సూచనలతో దిశానిర్దేశం చేశారు. "అధికారులు తాము నిర్వర్తించాల్సిన విధులను క్రమం తప్పకుండా చేసి తీరాలి. నిర్దేశిత పరిమాణం కంటే భారీ స్థాయిలో ప్రమాదకర రసాయనాలు గోదావరిలో కలుస్తున్నట్లు నివేదికలో తేలింది. ఇంత జరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారు. మీరు దీనిపై చర్యలు తీసుకోవాలి. మరి అలాంటప్పుడు ఇంత కలుషితమవుతుంటే చర్యలు ఎందుకు తీసుకోలేదు. వీటిపై చర్యలు తీసుకోవడం మీ కర్తవ్యం. ఆంధ్ర పేపర్ మిల్స్ యాజమాన్యానికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలి. రాజమహేంద్రవరం కార్పొరేషన్?కు సైతం నోటీసులు ఇవ్వాలి. గోదావరి పుష్కరాలు పరిశుభ్రమైన వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలి". -పవన్ కల్యాణ్, ఉప ముఖ్యమంత్రి రాబోయే గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని నదిని కాలుష్యరహితంగా తీర్చిదిద్దేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులకు గతంలోనూ కీలక ఆదేశాలు జారీ చేశారు. 'స్వచ్ఛ గోదావరి – – పవిత్ర పుష్కరాలు' లక్ష్యంగా ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని 6 జిల్లాల్లో గల 262 పుష్కర పంచాయతీలను గుర్తించి, వాటిని మురుగురహిత పంచాయతీలుగా మార్చాలని స్పష్టం చేశారు. మురుగు నీరు నేరుగా జీవనదిలో కలవకుండా మున్సిపాలిటీల సామర్థ్యానికి అనుగుణంగా మురుగు శుద్ధి ప్లాంట్ల (ఎస్?టీపీ) నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈ కాలుష్య నివారణ పనుల కోసం పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ (పీసీబీ) మంజూరు చేసిన రూ.100 కోట్ల నిధులను వినియోగించాలని ఆదేశించారు.

గోదావరిలో వ్యర్థాల గణాంకాల వివరాలు:

మొత్తం రోజువారీ మురుగు నీరు: 104 మిలియన్ లీటర్లు

ఆంధ్ర పేపర్స్ (పారిశ్రామిక వ్యర్థాలు): 32 మిలియన్ లీటర్లు

ఆక్వా సాగు వ్యర్థాలు: 13.24 మిలియన్ లీటర్లు

గ్రామీణ ప్రాంతాల మురుగు నీరు: 8.38 మిలియన్ లీటర్లు

## 2027 నాటికి భూ రికార్డులు క్లీన్

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించేందుకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ లాంటి ప్రమాదకరమైన చట్టాన్ని రద్దు చేశామని గుర్తుచేశారు. ప్రస్తుతం జారీ చేస్తున్న పట్టాదారు పాస్‌బుక్‌లకు కరెన్సీ నోట్ల తరహాలో క్యూఆర్ కోడ్‌తో పాటు అత్యంత పటిష్ఠమైన భద్రతా ఫీచర్లను పొందుపరిచామని వివరించారు. రికార్డుల ప్రక్షాళన ఒక సంక్లిష్టమైన ప్రక్రియ అని, గత పాలకులు సృష్టించిన గందరగోళాన్ని సరిదిద్దడానికి సుమారు మూడేళ్ల సమయం పడుతుందని అంచనా వేశారు. 2027 నాటికి రాష్ట్రంలోని ప్రతి రైతుకు కచ్చితమైన, వివాదరహితమైన పాస్‌బుక్ అందించి తీరుతామని ఆయన హామీ ఇచ్చారు.

**రెవెన్యూ శాఖలో సమూల మార్పులు**

భూ రికార్డుల వ్యవస్థలో పారదర్శకత, భద్రతకు పెద్దపీట వేస్తున్నామని చంద్రబాబు తెలిపారు. దేశంలోనే తొలిసారిగా బ్లాక్‌చెయిన్ ఆధారిత భూ రికార్డుల వ్యవస్థను అమలు చేస్తున్నామని, దీని ద్వారా ప్రతి భూమి యూనిట్‌కు ఒక శాశ్వత బ్లాక్‌చెయిన్ ఐడీ కేటాయిస్తామని వెల్లడించారు. ఈ విధానంతో రికార్డులను ట్యాంపరింగ్ చేయడం అసాధ్యమని స్పష్టం చేశారు. ఇప్పటికే 'రీ-సర్వే 2.0' కింద 1,836 గ్రామాల్లో తుది రికార్డ్ ఆఫ్ రైట్స్ (=వా=) పూర్తి చేశామని, విక్రయం, బహుమతి, విభజన వంటి 9 లక్షల లావాదేవీలకు 100 శాతం ఆటోమేటిక్ మ్యుటేషన్ ప్రక్రియను అమలు చేస్తున్నామని తెలిపారు. వాట్సాప్ ద్వారా మ్యుటేషన్ దరఖాస్తు చేసుకునే, దాని స్థితిని తెలుసుకునే సౌకర్యం కల్పించామన్నారు. వారసత్వ హక్కుల బదిలీని సులభతరం చేశామని, రూ.10 లక్షల లోపు విలువైన ఆస్తులకు కేవలం రూ.100 నామమాత్రపు రుసుముతో బదిలీ చేస్తున్నామని వివరించారు. తిరుపతి జిల్లాలో దశాబ్దాలుగా నలుగుతున్న శెట్టిపల్లి గ్రామ భూముల వివాదాన్ని పరిష్కరించామని, 1.37 లక్షల ఎకరాల విలేజ్ సర్వీసు ఇనామ్ భూములను 22ఏ జాబితా నుంచి తొలగించామని గుర్తుచేశారు.

**గొడ్డలి పార్టీకి రాజకీయ అర్హత లేదు**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రతిపక్షంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "గొడ్డలి పట్టే చేతులకు నాగలి పట్టే రైతుల కష్టాలు ఎలా తెలుస్తాయి? కోడికత్తి డ్రామాలు ఆడేవారికి వరికోతల గురించి ఏం తెలుస్తుంది?" అంటూ ఎద్దేవా చేశారు. గంజాయి బ్యాచ్‌లను ఓదార్చే వారికి పంటల సాగు విలువ తెలియదని విమర్శించారు. తాము రాజముద్రతో ప్రజలకు హక్కు పత్రాలు ఇస్తున్నామని తెలిపారు. గత పాలకులు దొంగ పట్టాలు సృష్టించి భూ కబ్జాలకు పాల్పడ్డారని ఆరోపించారు. తెలంగాణలో ఎమ్మార్వో, జేసీ సంతకాలను ఫోర్జరీ చేసి రూ.1500 కోట్ల విలువైన భూములను కొట్టేసిన వారి పార్టీ నేతను ఎందుకు సస్పెండ్ చేయలేదని ప్రశ్నించారు. నేరాలు చేసి ఎదుటివారిపై బురద చల్లడం గొడ్డలి పార్టీకి అలవాటని, రాష్ట్ర ప్రజలకు, నిరుద్యోగులకు క్షమాపణ చెప్పే వరకు వారికి రాజకీయాలు చేసే అర్హత లేదని తేల్చిచెప్పారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనను విజయవంతంగా పూర్తి చేసుకుందని, ఈ కాలంలో సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనను సమపాళ్లలో అందించామని చంద్రబాబు అన్నారు. ఈ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తిరుపతి, అమరావతి, విశాఖపట్నంలో మూడు భారీ సభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సూపర్ సిక్స్ హామీలతో పాటు, చెప్పినవాటి కంటే అదనంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని వివరించారు. పెన్షన్లు, తల్లికి వందనం, స్త్రీశక్తి, అన్నదాత సుఖీభవ వంటి పథకాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్నామన్నారు. డీఎస్సీ ద్వారా 16,000 ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేశామని, దీన్ని చూసి ఓర్వలేకే ప్రతిపక్షం అనవసర ఆరోపణలు చేస్తోందని మండిపడ్డారు. గోదావరి జిల్లాల అభివృద్ధిలో ఆక్వా, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఆక్వా జోన్ పరిధిలోని చెరువులకు యూనిట్ విద్యుత్‌ను కేవలం రూ.1.50కే అందిస్తున్నామని గుర్తుచేశారు. సోయాబీన్ మీల్ దిగుమతులపై సుంకాలు తగ్గించి, ఫీడ్ ధరలను నియంత్రించాలని కేంద్రాన్ని కోరామన్నారు.

## ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**

**'మీకోసం' కార్యక్రమంలో 152 అర్జీల స్వీకరణ**



మచిలీపట్నం, స్వర్ణసాగరం

ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశించారు. 'మీకోసం' కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి, సకాలంలో పరిష్కారం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంయుక్త కలెక్టర్ ఎం. నవీన్, ఎస్డీసీ పోతురాజు, డీఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'మీకోసం' కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వారి సమస్యలను ఓపికగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత అధికారులను పిలిపించి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 152 అర్జీలు జిల్లా యంత్రాంగం స్వీకరించింది. వృద్ధాప్య పింఛన్ మంజూరు, భూ వివాదాలు, ఆస్తి సమస్యలు, కళాకారుల ఉపాధి, స్థలాల మోసాలు వంటి పలు అంశాలపై ప్రజలు అర్జీలు సమర్పించారు. ఘంటసాల మండలానికి చెందిన వృద్ధుడు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని కోరగా, గుడివాడకు చెందిన కళాభారతి కల్చరల్ సొసైటీ ప్రతినిధులు జానపద కళాకారులకు ప్రోత్సాహం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. భూ వివాదాలు, స్థలాల అప్పగింతలకు సంబంధించిన ఫిర్యాదులపై అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ రూపొందించిన 'పశుసంపదతో గ్రామసంపద పెంపు' పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ ప్రజలు వివిధ సమస్యలతో జిల్లా కేంద్రానికి వస్తున్నందున వారి సమస్యలను అర్థం చేసుకుని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈనెల 10న బీసీ సంక్షేమ అంకిత కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా జిల్లాకు రానున్న నేపథ్యంలో సంబంధిత నివేదికలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వ సమావేశాల్లో ప్లాస్టిక్ బ్యానర్ల వినియోగాన్ని నిషేధించి, తప్పనిసరిగా గుడ్డ బ్యానర్లనే ఉపయోగించాలని స్పష్టం చేశారు.

## కమనీయంగా శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవం



స్వర్ణసాగరం కందుకూరు

మండల పరిధిలోని కొండముడుసుపాలెంలోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న చెన్నకేశవ స్వామి దేవస్థానంలో శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాస కళ్యాణ మహోత్సవం కమనీయంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో నిండిపోగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వైఖానస ఆగమ ప్రవర బృందావనం యోగానంద లక్ష్మీనరసింహాచార్యులు ఆధ్వర్యంలో వైఖానస ఆగమోక్తంగా శ్రీవారి కళ్యాణ ఘట్టాలను నిర్వహించారు. విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, కన్యావరణం, కంకణ ధారణ, మాంగళ్య యజ్ఞోపవీత ధారణ తదితర కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కళ్యాణ మహోత్సవంలో వాకాణి శ్రీనివాసాచార్యులు--విజయలక్ష్మి దంపతులు, హేమంత్ కుమార్--తేజోవతి, రామాచార్యులు--అంజలీదేవి దంపతులు కన్యాదాతలుగా వ్యవహరించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ వేడుకలో వాకాణి కృష్ణ ప్రసాదాచార్యులు, లక్ష్మీకుమారి, అభ్యుదయ, గాయత్రి తదితరులు పాల్గొన్నారు. కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన భక్తులకు స్వామివారి తలంబ్రాలు, తీర్థ ప్రసాదాలు అందజేయడంతో పాటు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

## ఘనంగా గ్రేటర్ విజయవాడ పాస్టర్స్ ఫెలోషిప్ సర్వసభ్య సమావేశం




స్వర్ణసాగరం విజయవాడ

గ్రేటర్ విజయవాడ పాస్టర్స్ ఫెలోషిప్ సర్వసభ్య సమావేశం సోమవారం ఉదయం నగరంలోని ఓ హోటల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి వందలాది మంది పాస్టర్లు, క్రైస్తవ నాయకులు పాల్గొన్నారు. సమావేశానికి ప్రముఖ క్రైస్తవ నాయకుడు, యునైటెడ్ క్రిస్టియన్ ప్రొటెక్షన్ ఇండియా కౌన్సిల్ (యూసీపీఐసీ) వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గ్రేటర్ విజయవాడ పాస్టర్స్ ఫెలోషిప్ చీఫ్ పాట్రన్ డాక్టర్ దేవ దండల సమావేశానికి ఆతిథ్యం ఇవ్వగా, బిషప్ రక్షణానంద్‌తో పాటు పలువురు ప్రముఖ క్రైస్తవ నాయకులు పాల్గొని దేవుని వాక్యాన్ని బోధించారు. ఫెలోషిప్ కార్యదర్శి రెవ. బి. రవికాంత్, ఖజాంచి రెవ. బి. రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ క్రైస్తవ సమాజమంతా ఐక్యంగా ఉండి దేశ శ్రేయస్సు, సమాజంలో నైతిక విలువల పెంపుదలకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బైబిల్ బోధనల ప్రకారం రాజులు, పాలకులు, అధికారులు, ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. దేశంలో శాంతి, సామరస్యం, ఆధ్యాత్మిక విలువలు మరింత వృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆధ్యాత్మిక సందేశాలు, ప్రార్థనలు, పరస్పర సహవాసంతో సమావేశం ఆశీర్వాదకరంగా ముగిసింది.

# కేంద్రంపై సమరమే

-మొదటిపేజీ తరువాయి

ఇకపై ప్రతి రెండు నెలలకోసారి సమావేశం కావాలని నిర్ణయానికి వచ్చారు. తదుపరి సమావేశం ఆగస్టులో హైదరాబాద్‌లో జరుగనుంది. రాబోయే పార్లమెంట్ వర్షాకాల సమా వేశాల్లో సమన్వయంతో పనిచేయాలని తీర్మానించారు.

**ఐక్యతను బలోపేతం చేసుకోవాలి**

మోదీ ప్రభుత్వ దుష్పరిపాలన కారణంగా దేశం ఎదుర్కొంటున్న రాజకీయ, ఆర్థిక, సామాజిక, విదేశాంగ విధాన సవాళ్లను ఎదుర్కొనేందుకు కూటమి ఐక్యతను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని మల్లికార్జున ఖర్గే చెప్పారు. దేశంలో రాజ్యాంగంపై దాడి కొనసాగు తోందని, రాజకీయ ప్రత్యర్థులను వేధించడానికి పాల కులు దర్యాప్తు సంస్థలను వాడుకుంటున్నారని ధ్వజమె త్తారు. కూటమి సమావేశంలో ఆయన ప్రారంభోపన్యా సం చేశారు. మోదీ పాలనలో ఆర్థిక వ్యవస్థ దిగజారిందని, కొత్త పెట్టుబడులు రావడం లేదని, నూతన ఉద్యోగాల కల్పన జరగడం లేదని చెప్పారు. పరీక్షల వ్యవస్థలో అక్రమాలు లక్షలాది మంది యువత ఆశలను, ఆకాంక్షలను దెబ్బతీస్తున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. 2026 ఏప్రిల్ 17న డీలిమిటేషన్‌పై మోడీ ప్రభుత్వ బిల్లులను ఓడించడానికి లోక్‌సభలో ప్రతిపక్షాలు గొప్ప ఐక్యతను ప్రదర్శించాయని గుర్తుచేశారు. ఇప్పుడు అదే స్ఫూర్తిని మరింత బలోపేతం చేసుకుని ముందుకు సాగాలని ప్రతిపక్షాలకు పిలుపునిచ్చారు. ఎస్ఐఆర్ పేరిట కోట్లాది మంది పౌరుల నుంచి ఓటు హక్కును లాగేసుకుంటున్నారని ఖర్గే ఆరోపించారు. బీజేపీయేతర ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలపై కేంద్రం పక్షపాత వైఖరి ప్రదర్శిస్తోందని మండిపడ్డారు.

**విదేశాంగ విధానంలో ప్రభుత్వం రాజీ**

నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయని, కొత్త పెట్టుబడులు రాకపోవడంతో ఆర్థిక వ్యవస్థ మందగించిందని కూటమి నేతలు పేర్కొన్నారు. కొన్ని రంగాల్లో ప్రైవేట్ గుత్తాధిపత్యాన్ని ప్రోత్సహిస్తున్నారని దుయ్యబట్టారు. దీనివల్ల సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు(ఎంఎస్ఎంఈ) తీవ్ర సంక్షోభంలో కూరుకుపోతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. పరీక్షల వ్యవస్థ పూర్తిగా గాడితప్పిందని విమర్శించారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పదవి నుంచి తప్పుకోవాలని కూటమి పక్షాలు పట్టుబట్టాయి. దశాబ్దాలుగా దేశం పటిష్టంగా పాటిస్తున్న సంప్రదాయ విలువల నుంచి మోదీ సర్కార్ పక్కకు జరిగిందని, విదేశాంగ విధానంలో పూర్తిగా రాజీ పడిందని విపక్షాలు ఆక్షేపించాయి. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో బలహీన వర్గాలపై దాడులు ఆగడం లేదని మండిపడ్డాయి.

**హాజరైన 23 పార్టీల నేతలు**

విపక్ష కూటమి భేటీకి కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత మమతా బెనర్జీ, సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్, జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్, పీడీపీ చీఫ్ మెహబూబా ముఫ్తీ, ఎన్సీపీ నేత సుప్రియా సూలే, సీపీఎం ఎంపీ జాన్ బ్రిట్టాస్, సీపీఐ అగ్రనేత డి.రాజా, స్వతంత్ర ఎంపీ కపిల్ సిబల్ తదితరులు హాజరయ్యారు. శివసేన(యూబీటీ) అధినేత ఉద్ధవ్ ఠాక్రే, జేఎంఎం నేత హేమంత్ సోరెన్ వర్చువల్‌గా పాల్గొన్నారు. మొత్తం 23 పార్టీల నాయకులు ఈ సమావేశంలో భాగస్వాములయ్యారు. 2024 జూన్ 1న ఢిల్లీలో ఖర్గే నివాసంలో ఇండియా కూటమి ఆరో సమావేశం జరిగింది. ఆ తర్వాత సోమవారం అగ్రనేతలంతా ఒకే వేదికపైకి వచ్చారు. విపక్షాలన్నీ కలిసికట్టుగా ముందుకు సాగడమే ప్రస్తుతం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని ఎన్సీపీ(ఎస్పీ) అధినేత శరద్ పవార్ స్పష్టం చేశారు.

**డీఎంకే, ఆమ్ ఆద్మీ పార్టీ గైర్హాజరు**

సార్వత్రిక ఎన్నికల తర్వాత తొలిసారిగా సమావేశమైన విపక్ష కూటమిలో అంతర్గత విభేదాలు బయటపడ్డాయి. ఈ కీలక భేటీకి డీఎంకే, ఆమ్ ఆద్మీ పార్టీ హాజరు కాకపోవడం గమనార్హం. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్, డీఎంకేల మధ్య దూరం పెరిగింది. ఇకపై తాము ఇండియా కూటమిలో భాగస్వామి కాదని డీఎంకే తాజాగా ప్రకటించింది. ఆమ్ ఆద్మీ పార్టీ గతంలోనే ఇండియా కూటమికి దూరమైంది. కాంగ్రెస్ మిత్రపక్షమైన తమిళగ వెట్రి కళగం(టీవీకే) నేతలు కూడా ఈ భేటీకి హాజరుకాలేదు.

**రాహుల్‌కు వ్యతిరేకంగా పోస్టర్ల కలకలం**

ఢిల్లీలోని అక్బర్ రోడ్డులో సోమవారం ఉదయం రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా వెలసిన పోస్టర్లు కలకలం రేపాయి. రాహుల్ గాంధీకి నిలకడ లేదంటూ శరద్ పవార్ అన్నట్లుగా ఆ పోస్టర్లలో ముద్రించారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు అక్కడికి చేరుకుని పోస్టర్లను చించివేశారు. వీటిని ఎవరు ఏర్పాటు చేశారన్న దానిపై స్పష్టత రాలేదు.

**ఐదు అంశాలపై అంగీకారం: ఖర్గే**

దేశంలో అస్థిర ఆర్థిక పరిస్థితి, నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతుల సమస్యలు, ప్రజా సంబంధిత అంశాలపై చర్చించేందుకు కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే డిమాండ్ చేశారు. సోమవారం ఇండియా కూటమి భేటీ అనంతరం రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్, మమతా బెనర్జీతోపాటు ఇతర నేతలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఐదు అంశాలపై తాము అంగీకారానికి వచ్చిననట్లు తెలిపారు. ఎస్ఐఆర్‌లో అక్రమాలు, ఓట్ల లూటీ, ఎన్నికల్లో అవకతవకలపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయయూర్తికి లేఖ రాయబోతున్నట్లు చెప్పారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్నారు. ప్రజా సమస్యలపై చర్చించడానికి కేంద్రం వెంటనే అఖిలపక్ష భేటీ నిర్వహించాలని తేల్చిచెప్పారు. ఇకపై ప్రజలకు సంబంధించిన అనేక అంశాలను లేవనెత్తబోతున్నామని, దీనికి కూటమి పార్టీలు ఏకగ్రీవంగా అంగీకరించాయని ఖర్గే పేర్కొన్నారు. రాబోయే వర్షాకాల సమావేశాల్లో సమన్వయంతో పనిచేస్తామని, ప్రతిరోజూ ఉదయం విపక్ష నేత చాంబర్‌లో తమ భేటీ జరుగుతుందని వెల్లడించారు.

**ప్రధానమంత్రి అభ్యర్థిగా రాహుల్ గాంధీ**

2029 లోక్‌సభ ఎన్నికల్లో విపక్ష కూటమి తరపున ప్రధానమంత్రి అభ్యర్థిగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పేరును ప్రకటించాలని శివసేన(ఉద్ధవ్) నాయకుడు, రాజ్యసభ సభ్యుడు సంజయ్ రౌత్ సోమవారం సూచించారు. బీజేపీ వ్యతి రేక కూటమి ఐక్యంగా ఉందని, రాహుల్ గాంధీ నాయకత్వంలోనే భవిష్యత్ వ్యూహాన్ని నిర్ణయించుకుంటామని తెలి పారు. ప్రధానమంత్రి అభ్యర్థిని ముందుగానే ప్రకటించి రాబోయే లోక్‌సభ ఎన్నికలను ఎదుర్కోవాలని చెప్పారు. అవినీతిపరులను, దోపిడీదార్లను అధికారం నుంచి దించేయడమే ప్రజల ఎజెండా అని స్పష్టంచేశారు.

# సంక్షోభం వల్లే ఎల్‌పీజీ ధరల పెంపు అనివార్యమైంది

ప్రపంచ సంక్షోభం కారణంగా ఎల్‌పీజీ ధరల పెంపు అనివార్యంగా మారిందని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. గ్యాస్ సిలిండర్ ధరల పెంపు పట్ల కేంద్రం కూడా బాధపడుతోందని, అలాగే విచారం వ్యక్తం చేస్తోందని పేర్కొన్నారు. ఇంధన రవాణా సజావుగా సాగకపోవడం, చాలా పరిమిత వనరుల నుంచే ఎల్‌పీజీ లభించడం వంటి సమస్యలు ఉన్నాయని వెల్లడించారు. కర్ణాటకలోని ధార్వాడ్‌లో విలేకరులతో జరిగిన సంభాషణలో ప్రహ్లాద్ జోషి ఈ మేరకు వ్యాఖ్యానించారు.



**'ప్రపంచం తీవ్రమైన సంక్షోభాలతో సతమతమవుతోంది'**

"గ్యాస్ సిలిండర్ ధరల పెంపు పట్ల మేము కూడా చాలా బాధపడుతున్నాం, విచారం వ్యక్తం చేస్తున్నాం. కానీ మమ్మల్ని విమర్శించే ముందు ప్రతి ఒక్కరూ ప్రపంచవ్యాప్త పరిస్థితులను అర్థం చేసుకోవాలి. ప్రపంచం తీవ్రమైన సంక్షోభాల మధ్య సతమతమవుతోంది. రవాణా సజావుగా సాగకపోవడం, చాలా పరిమిత వనరుల నుంచే ఎల్‌పీజీ లభించడం వంటి సమస్యలు ఉన్నాయి. ఎల్‌పీజీ, పెట్రోల్/డీజిల్ వినియోగదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసేందుకు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం సేకరణ వనరులను పెంచడానికి ప్రయత్నిస్తోంది. భారత్‌కు చాలా దూరంలో ఉన్న దేశాల నుంచి కూడా గ్యాస్, ఇంధన సేకరణ జరుగుతోంది. రవాణా ఖర్చులు ఎక్కువగా ఉన్నాయి. మూల ధర కూడా అధికంగా ఉంది. అలాగే 40-45 రోజుల రవాణా సమయం కారణంగా బీమా ఖర్చులు కూడా పెరిగాయి. కాబట్టి సామాన్యుల గురించి మాకూ ఆందోళన ఉంది. కానీ అదే సమయంలో గ్యాస్ ధరల పెంపు అనివార్యంగా మారింది. "

**అధికార పార్టీలో తీవ్ర అసంతృప్తి : ప్రహ్లాద్ జోషి**

అలాగే కన్నడనాట రాజకీయాలపై కూడా ప్రహ్లాద్ జోషి కీలక వ్యాఖ్యలు చేశారు. కర్ణాటకలోని అధికార కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి, బంధుప్రీతి, వర్గపోరుతో సతమతమవుతోందని ఆరోపించారు. అధికార పార్టీలో అంతర్గత అసంతృప్తి స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు. కర్ణాటక సీఎంగా డీకే శివకుమార్ బాధ్యతలు చేపట్టిన వెంటనే ఒక మంత్రి రాజీనామా చేశారని, మరికొందరు బహిరంగంగానే తమ అసంతృప్తిని వ్యక్తం చేశారని గుర్తుచేశారు. డీకే సర్కార్ పాలన అంత సవ్యంగా లేదని ఈ పరిస్థితులే స్పష్టం చేస్తున్నాయని అన్నారు.

**పెరిగిన గ్యాస్ ధర**

ప్రపంచవ్యాప్తంగా ఇంధన వ్యయాలు పెరిగి ప్రభుత్వ రంగ చమురు సంస్థలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో గృహ వినియోగ వంట గ్యాస్ (ఎల్‌పీజీ) ధర సిలిండర్‌కు రూ. 29 మేర పెంచింది కేంద్ర ప్రభుత్వం. గత మూడు నెలల్లో ఎల్‌పీజీ ధర పెరగడం ఇది రెండోసారి. పశ్చిమాసియాలో ఘర్షణల కారణంగా ఇంధన సరఫరాకు అంతరాయం కలిగి అంతర్జాతీయంగా ఇంధన ధరలు పెరిగిన నేపథ్యంలో ఈ ఏడాది మార్చి 7న సిలిండర్‌పై రూ. 60 పెంచింది. మళ్లీ జూన్ 7న గ్యాస్ సిలిండర్ రేటును పెంచుతూ కేంద్ర సర్కార్ నిర్ణయం తీసుకుంది. తాజా రేటు పెంపునకు ముందు ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ సంస్థలు విక్రయించే ప్రతి ఎల్‌పీజీ సిలిండర్‌పై సుమారు రూ. 703 నష్టాన్ని చవిచూస్తున్నట్లు అంచనా.

**గ్యాస్ రేటు పెంపును సమర్థించుకున్న కేంద్రం**

కాగా, వంట గ్యాస్ ధరల పెంపును సమర్థించుకుంటూ కేంద్రం కీలక ప్రకటన చేసింది. పశ్చిమాసియాలో అవాంతరాల తర్వాత ఎల్‌పీజీ ధర గణనీయంగా పెరిగినా ప్రపంచంలో అతి తక్కువ ధర మన దేశంలోనే ఉందని వెల్లడించింది. ఇళ్లకు వంటగ్యాస్ సిలిండర్ సరఫరాకు రూ.1,600కుపైగా ఖర్చవుతోందని పేర్కొంది. సౌదీ కాంట్రాక్ట్ ప్రైస్‌తో ముడిపడి ఇది మారుతుంటుందని వెల్లడించింది. హార్మూజ్ జలసంధి వద్ద ఏర్పడిన అంతరాయాల వల్ల గల్ఫ్ ప్రాంతం నుంచి సరఫరా తగ్గడంతో ఫిబ్రవరి నుంచి గ్యాస్ ఈ ప్రామాణిక ధర సుమారు 46 శాతం పెరిగిందని చెప్పింది. అయినప్పటికీ పాకిస్థాన్, నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక వంటి పొరుగు దేశాల కంటే తక్కువ ధరకే భారత్‌లో వంట గ్యాస్ దొరుకుతోందని స్పష్టం చేసింది.

# అంగీకారంతో కూడిన శారీరక సంబంధం చెడు ప్రవర్తనకు సంకేతం కాదు

మేజర్ల విషయంలో భారత అత్యున్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. పెళ్లి కాని ఇద్దరు వయోజనులు పరస్పర అంగీకారంతో శారీరక సంబంధాన్ని కలిగి ఉండడాన్ని చెడు ప్రవర్తనగా భావించకూడదని స్పష్టం చేసింది. ప్రేమ విషయంలో నమోదైన ఒక క్రిమినల్ కేసును విచారించిన జస్టిస్ మన్మోహన్, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది. అలాగే కేసులో తెలంగాణ పోలీస్ నియామక మండలికి కీలక ఆదేశాలు జారీ చేసింది. నియామక ప్రక్రియలో పరిగణించి ఉద్యోగం ఇవ్వాలని ఆదేశించింది. కేసు వివరాల ప్రకారం, పిటిషన్ దారుడు తన పొరుగింటి యువతితో కొన్నేళ్ల పాటు ప్రేమ సంబంధం కొనసాగించాడు. ఇద్దరి మధ్య ఉన్న ఆ సంబంధం తర్వాత వివాహ సంబంధంగా మారలేదు. దీంతో 2014లో వివాహం చేసుకుంటానని హామీ ఇచ్చి మోసం చేశాడంటూ అతడిపై కేసు నమోదైంది. అయితే తర్వాత ఇరువురు పరస్పర అంగీకారంతో రాజీకి వచ్చారు. 2015లో లోక్ అదాలత్‌లో ఆ వివాదం పరిష్కారమైంది. కేసును కొనసాగించేందుకు యువతి ఆసక్తి చూపలేదు. దీంతో వ్యవహారం అక్కడితో ముగిసింది. అయినప్పటికీ, ఆ కేసు నేపథ్యంలో అతడిపై నైతిక అపరాధం (మోరల్ టర్పిట్యూడ్) ముద్ర పడిందని భావించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీసు నియామక బోర్డు నియామకాన్ని రద్దు చేసింది. దీనిని సవాలు చేస్తూ అభ్యర్థి న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి అతడి వాదనను సమర్థిస్తూ నియామకాన్ని మరోసారి పరిశీలించాలని ఆదేశించారు. ఆ తీర్పును సవాలు చేస్తూ అధికారులు అప్పీల్‌కు వెళ్లగా, చివరకు సుప్రీంకోర్టు కూడా అభ్యర్థికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది.

వివాహంతోనే ప్రేమ ముగియాలనే నియమం లేదు!

ఈ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రతి ప్రేమ సంబంధం వివాహంతోనే ముగియాలనే నియమం లేదని పేర్కొంది. కేవలం వివాహం జరగలేదనే కారణంతో ఒక వ్యక్తి మరొకరిని మోసం చేశాడని తేల్చేయడం సరికాదని స్పష్టం చేసింది. సంబంధం విఫలమైందంటే అది తప్పనిసరిగా మోసమే అని భావించలేమని పేర్కొంది. అదేవిధంగా, సంబంధంలో బెదిరింపులు లేదా ఒత్తిడి ఉన్నట్లు ఆధారాలు ఉంటే నియామక సంస్థలు అభ్యర్థి అర్హతపై సందేహాలు వ్యక్తం చేయవచ్చని ధర్మాసనం తెలిపింది. అయితే ప్రస్తుత కేసులో అలాంటి పరిస్థితులు ఏవీ కనిపించలేదని పేర్కొంది. యువతితో బలవంతంగా రాజీ ఒప్పందం చేసుకున్నట్లు ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేసింది.

చట్టపరమైన పరిమితుల్లోనే!

క్రిమినల్ న్యాయ వ్యవస్థలో ఒక వ్యక్తిపై ఆరోపణలు నిరూపితమయ్యే వరకు అతడిని నిర్దోషిగానే పరిగణిస్తామని సుప్రీంకోర్టు గుర్తు చేసింది. ఆరోపణలు ఉన్నాయనే కారణంతోనే అతడిని దోషిగా చూడలేమని తెలిపింది. ముఖ్యంగా మోసం జరిగిందా లేదా అనే విషయాన్ని సంబంధిత బాధితురాలు మాత్రమే వివరించగలదని పేర్కొంది. ఈ కేసులో యువతి స్వయంగా కేసును కొనసాగించేందుకు ఆసక్తి చూపకపోవడం, ఎలాంటి సాక్ష్యాలు సమర్పించకపోవడం, పైగా రాజీకి అంగీకరించడం వంటి అంశాలను ధర్మాసనం ప్రస్తావించింది. అలాంటి పరిస్థితుల్లో నియామక అధికారులు తమంతట తామే ఊహాగానాలు చేసి అభ్యర్థి వ్యక్తిత్వంపై చెడు అభిప్రాయం ఏర్పరచుకోవడం సమంజసం కాదని స్పష్టం చేసింది. సంబంధిత వ్యక్తుల వ్యక్తిగత జీవితాలకు సంబంధించిన అంశాలను చట్టపరమైన పరిమితుల్లోనే పరిశీలించాలని సుప్రీంకోర్టు సూచించింది. చట్టం నిషేధించని వ్యక్తిగత సంబంధాలను ఆధారంగా చేసుకుని ఒకరి ఉద్యోగ అవకాశాలను దెబ్బతీయడం సరైంది కాదనే సందేశాన్ని ఈ కేసులో తీర్పు ద్వారా అత్యున్నత న్యాయస్థానం ఇచ్చింది.

## మృత్యువలయంగా విశాఖ స్టీల్ ప్లాంట్..!

-మొదటిపేజీ తరువాయి

సరిగ్గా 14 ఏళ్ల క్రితం ఇదే జూన్ నెలలో 13వ తారీఖున చోటు చేసుకున్న స్టీల్‌ప్లాంట్ ప్రమాదంలో 19 మంది ప్రాణాలు కోల్పోయారు. ఆక్సిజన్ ప్లాంట్ వద్ద పేలుడు సంభవించి 19 మంది దుర్మరణం చెందారు. ఆ సమయంలో పలువురు స్పాట్‌లోనే ప్రాణాలు కోల్పోగా, మరికొంతమంది ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. ఆక్సిజన్ పైప్‌లైన్‌లో ఒత్తిడి ఒక్కసారిగా విపరీతంగా పెరిగిపోవడం వల్ల పైప్‌లైన్ పేలిపోయి, భారీగా మంటలు వ్యాపించాయి. ఆక్సిజన్ సరఫరాలో సాంకేతిక సమస్య ఉండటంతో, అధికారులు మరియు కార్మికులు దానిని పరిశీలిస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది.దాంతో అక్కడే ఉన్న పలువురు ఈ ఘోరం బారిన పడ్డారు.

మరణించిన 19 మందిలో ముగ్గురు డిప్యూటీ జనరల్ మేనేజర్లు, సీనియర్ మేనేజర్లు, కన్సల్టెంట్లు మరియు పలువురు కాంట్రాక్ట్ కార్మికులు ఉన్నారు.తీవ్ర గాయాలు: ఎందరో ఉద్యోగులు తీవ్రమైన శాతంలో కాలిపోయి, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచారు. అదే సంవత్సరం మే 1వ తేదీన కూడా స్టీల్ ప్లాంట్‌లోని బ్లాస్ట్ ఫర్నెస్-3 లో జరిగిన మరో పేలుడులో ఇద్దరు కాంట్రాక్ట్ కార్మికులు సజీవ దహనమయ్యారు. .

గతేడాది స్టీల్ మెల్టింగ్ మిషన్‌లో షార్ట్ సర్క్యూట్‌తో హైడ్రాలిక్ ఆయిల్ లీకై మంటలు చెలరేగాయి.ఫైర్ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకొని మంటలను అదుపుచేయడంతో పెనుప్రమాదం తప్పింది. కాగా ఈసారి ప్రమాదంలో పలువురు కార్మికులు మృతిచెందారు.

**విశాఖ స్టీల్ ప్లాంట్‌లో జరిగిన మరికొన్ని ప్రమాదాలు..**

మే 22, 2012: సింటర్ ప్లాంట్‌లో మంటలు చెలరేగడంతో, కొత్త బ్లాస్ట్ ఫర్నేస్‌కు ముడి పదార్థాన్ని తీసుకువెళ్తున్న కన్వేయర్ బెల్ట్ పూర్తిగా కరిగిపోయింది. రూ. 1 కోటి ఉత్పత్తి నష్టం.

మే 1, 2012: కొత్తగా ప్రారంభించిన బ్లాస్ట్ ఫర్నేస్ ×××లో జరిగిన పేలుడులో ఇద్దరు కాంట్రాక్ట్ కార్మికులు సజీవ దహనం కాగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు.

ఫిబ్రవరి 6, 2012: స్టీల్ మెల్టింగ్ షాప్ లో భారీ పరిమాణంలో వేడి లోహం ఒలికిపోవడం, రూ. 1 కోటి నష్టం

ఏప్రిల్ 10, 2011: సుమారు 140 టన్నుల ద్రవ ఉక్కును తీసుకువెళ్తున్న లాడిల్ నుండి అది కిందపడటంతో ఎస్ఎంఎస్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది, రూ. 60 కోట్ల నష్టం వాటిల్లింది.

ఏప్రిల్ 14, 2011: ఎస్ఎంఎస్‌లోని కంటిన్యూయస్ కాస్టింగ్ విభాగంలో భారీ పరిమాణంలో వేడి లోహం కింద పడిపోయింది, 140 టన్నుల ద్రవ ఉక్కు నేలపై పడింది.

ఏప్రిల్ 17, 2011: ముడి పదార్థాల నిర్వహణ ప్లాంట్‌లో భారీ అగ్నిప్రమాదం, మూడు కన్వేయర్ బెల్టులకు నష్టం, రూ. 20 కోట్ల నష్టం

మే 1, 2011: బ్లాస్ట్ ఫర్నేస్‌కు ముడి పదార్థాలను రవాణా చేసే కన్వేయర్ బెల్ట్ మెలితిరగడంతో 48 గంటల పాటు ఉత్పత్తికి అంతరాయం

జూన్ 18, 2011: కోక్ డ్రైయింగ్ కూలింగ్ ప్లాంట్‌లోని రెండు కన్వేయర్ బెల్టులలో ఒకదానిపై వేడి కోక్ పడటంతో అగ్నిప్రమాదం సంభవించింది, రూ. 15 లక్షల నష్టం

## ఇజ్రాయెల్ పై చర్యలు నిలిపివేస్తున్నాం

ఇజ్రాయెల్‌తో నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్ కీలక ప్రకటన చేసింది. ఇజ్రాయెల్‌పై చేపట్టిన సైనిక కార్యకలాపాలను ప్రస్తుతానికి నిలిపివేస్తున్నట్లు సోమవారం వెల్లడించింది. ఇరు దేశాల మధ్య ప్రత్యక్ష క్షిపణి దాడులు జరిగిన కొన్ని గంటల్లోనే ఈ కీలక పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. లెబనాన్ రాజధాని బీరుట్‌లోని హిజ్బుల్లా స్థావరంపై ఇజ్రాయెల్ జరిపిన దాడికి ప్రతీకారంగా, ఇరాన్ ఆదివారం రాత్రి ఇజ్రాయెల్‌పై బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. దీనికి ప్రతిగా ఇజ్రాయెల్ కూడా ఇరాన్‌లోని పలు వ్యూహాత్మక లక్ష్యాలపై వైమానిక దాడులు నిర్వహించింది. దీంతో మధ్యప్రాచ్యంలో మరోసారి యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. అయితే, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జోక్యం చేసుకుని, ఇరు దేశాలు వెంటనే దాడులు ఆపాలని పిలుపునివ్వడంతో ఉద్రిక్తతలు కొంతమేర తగ్గుముఖం పట్టాయి. ఈ దాడులను 'బాధాకరమైన ప్రతిస్పందన'గా అభివర్ణించిన ఇరాన్ సైనిక ప్రధాన కార్యాలయం, ప్రస్తుతానికి తమ ఆపరేషన్లను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. అయితే, భవిష్యత్తులో ఇజ్రాయెల్ ఎలాంటి దుందుడుకు చర్యలకు పాల్పడినా, ముఖ్యంగా దక్షిణ లెబనాన్‌లో దాడులు కొనసాగించినా మరింత తీవ్రమైన ప్రతిచర్యలు తప్పవని హెచ్చరించింది. మరోవైపు ఇజ్రాయెల్ కూడా ఇరాన్‌పై దాడులు నిలిపివేసినట్లు స్పష్టం చేసింది. ఈ పరిణామంతో అంతర్జాతీయ మార్కెట్లు ఊపిరి పీల్చుకున్నాయి. చమురు ధరలు తగ్గగా, స్టాక్ ఫ్యూచర్లు వృద్ధిని నమోదు చేశాయి. గత ఏప్రిల్‌లో కుదిరిన ఒప్పందం తర్వాత ఇరు దేశాల మధ్య ఈ స్థాయిలో ప్రత్యక్ష ఘర్షణ చోటుచేసుకోవడం ఇదే తొలిసారి. ప్రస్తుతం పరిస్థితి అదుపులోకి వచ్చినట్లు కనిపిస్తున్నప్పటికీ, ఇరాన్ విధించిన షరతులతో కూడిన వైఖరి వల్ల మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు ఇంకా పూర్తిగా సద్దుమణగలేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## జూలైలో భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం

సుదీర్ఘకాలంగా చర్చల దశలో ఉన్న భారత్-అమెరికా ప్రతిష్ఠాత్మక వాణిజ్య ఒప్పందం తుదిదశకు చేరుకుంది. వచ్చే జూలైలో ఈ ఒప్పందానికి సంబంధించిన మొదటి విడత ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ప్రకటించారు. ఇటీవలి కాలంలో పన్నుల విషయంలో ఇరుదేశాల మధ్య స్వల్ప వివాదం తలెత్తినప్పటికీ చర్చలు మాత్రం వేగంగా సాగుతున్నాయని పేర్కొన్నారు. రెండు దేశాల మధ్య నెలకొన్న వివాదాలను పరిష్కరించుకుంటూ.. పరస్పర మార్కెట్ భాగస్వామ్యాన్ని పెంపొందించుకోవడమే ఈ ద్వైపాక్షిక ఒప్పందం ముఖ్య ఉద్దేశమని గోయల్ అభిప్రాయపడ్డారు. దీనివల్ల భారతీయ ఎగుమతిదారులకు అమెరికా మార్కెట్‌లో భారీ ప్రయోజనం చేకూరనుంది. గత కొన్ని వారాలుగా ఇరుదేశాల ఉన్నతాధికారుల మధ్య చర్చలు ఊపందుకున్నాయని, అందరూ ఊహించిన దానికంటే ముందే ఒక మంచి నిర్ణయం వెలువడే అవకాశం ఉందని ధీమా వ్యక్తంచేశారు. అంతకుముందు జూన్ 5న ఢిల్లీలో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో అమెరికా వాణిజ్య విభాగానికి చెందిన పూర్తిస్థాయి బృందం పాల్గొందని గోయల్ గుర్తుచేశారు. ఆ భేటీలోనే ఒప్పందానికి అడ్డంకిగా ఉన్న చాలా అంశాలపై ఒక స్పష్టత వచ్చిందన్నారు. జూలై మధ్య నాటికి ఇరుదేశాల ఆర్థిక బంధాన్ని మరింత బలోపేతం చేసేలా మొదటి విడత ఒప్పందాన్ని అమలుచేసే స్థితికి చేరుకుంటామని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. నిజానికి ఈ ఏడాది ఫిబ్రవరిలోనే ఈ వాణిజ్య ఒప్పందంపై ఇరుదేశాల మధ్య ఒక ప్రాథమిక అవగాహన కుదిరింది. కానీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన కొన్ని పన్నుల నిర్ణయాలపై చట్టపరమైన సవాళ్లు ఎదురుకావడంతో చర్చలు కాస్త నెమ్మదించాయి. ఇటీవల ఢిల్లీలో జరిగిన అధికారుల భేటీ తర్వాతే మళ్లీ ఈ ప్రక్రియ వేగం పుంజుకుంది. ప్రస్తుతం చర్చలు సానుకూలంగా సాగుతున్నప్పటికీ కొన్ని సవాళ్లు ఇంకా ఎదురవుతూనే ఉన్నాయి. భారత్ నుంచి వచ్చే దిగుమతులపై అదనంగా 12.5 శాతం పన్ను విధించాలని అమెరికా గత వారమే ఓ ప్రతిపాదన తెచ్చింది. నిర్బంధ శ్రమ ద్వారా తయారయ్యే వస్తువుల దిగుమతులను అడ్డుకోవడంలో భారత్ తగిన చర్యలు తీసుకోలేదనే నెపంతో ఈ ప్రతిపాదన చేశారు. అయినప్పటికీ వాణిజ్య బంధాన్ని దెబ్బతీసుకోవద్దనే ఉద్దేశంతో ఇరుదేశాలు చర్చలను నిరంతరం కొనసాగిస్తున్నాయి. అమెరికా ప్రస్తుతం భారతదేశానికి అతిపెద్ద వాణిజ్య భాగస్వాములలో ఒకటిగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా సరఫరా వ్యవస్థలను సురక్షితం చేసుకోవడానికి దేశాలు ప్రయత్నిస్తున్న తరుణంలో ఈ ఒప్పందం భారత్‌కు ఎంతో కీలకం కానుంది. మంత్రి పీయూష్ గోయల్ చెప్పిన టైమ్‌లైన్ ప్రకారం అన్నీ సజావుగా సాగితే జూలై మధ్యకల్లా ఇరుదేశాల మధ్య సరికొత్త ఆర్థిక అధ్యాయం మొదలవుతుంది.

# మామిడి రైతుల సమస్యలు పరిష్కరించండి






## జిల్లామామిడి రైతు సంఘం అధ్యక్షుడు మునీశ్వర్ రెడ్డి

స్వర్ణ సాగరం పూతలపట్టు 08

మామిడి రైతుల సమస్యలను పరిష్కరించాలని మామిడి రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరుకు వినతి పత్రం సమర్పించారు, జిల్లా అధ్యక్షుడు మునీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ క్రింది మా సమస్యలను వెంటనే పరిష్కరించాలని,ప్రభుత్వం 2026 సంవత్సరం మామిడి సీజన్ ప్రారంభమైన జిల్లాలోని మామిడి రైతులు మామిడి రైతు సంఘాల ప్రతినిధులతో చర్చలు జరపకపోవడం అత్యంత బాధాకరం అని చెప్పాడు. .ప్రభుత్వం జిల్లాలోని మామిడి రైతులు మరియు గుర్తింపు పొందిన మామిడి రైతు సంఘాల ప్రతినిధులతో చర్చలు జరిపి పెట్టుబడి ఖర్చులను నిర్ణయించి ప్రతి ఏటా వరుస నష్టాలతో కుదేలవుతున్న మామిడి రైతులకు,ఈ సంవత్సరమైనా పెట్టుబడి ఖర్చు తోతాపురి కేజీ 18 రూపాయలుగా నిర్ణయించి మామిడి రైతులకు రేటు ప్రకారం చెల్లించే విధంగా గుజ్జు ఫ్యాక్టరీలని ఆదేశించాలని కోరారు.ఈ 2026 వ సంవత్సరం చిత్తూరు జిల్లా కలెక్టర్ గారు కిలో మామిడి తోతాపురికి 7 రూపాయలు గా నిర్ణయించారు గత 2025 సంవత్సరం ఇదే ప్రభుత్వం తోతాపూరి కిలో మామిడి కి కనీస పెట్టుబడి ఖర్చు 12 రూపాయలుగా నిర్ణయించారు దానికి భిన్నంగా ఈ 2026 సంవత్సరం పెరిగిన పెట్రోల్ డీజిల్ పెట్టుబడి ఖర్చులు అదనంగా చేరిన ప్రభుత్వం 50% ధర తగ్గించి నిర్ణయించడం అంటే ప్రభుత్వమే రైతుల్ని ఆర్థికంగా నష్టపోయే విధంగా ప్రోత్సహించడంప్రభుత్వం నిర్ణయించిన 7 రూపాయలు కూడా ఏ ఒక్క గుజ్జు ఫ్యాక్టరీ అమలు చేయడం లేదని ప్రశ్నించారు.ప్రతి ఒక్క గుజ్జు ఫ్యాక్టరీ దగ్గర ధర పట్టిక బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు.జిల్లా స్థాయి అధికారులతో పర్యవేక్షణ కమిటీలు ఏర్పాటు చేయాలని గతంలోని డిమాండ్ చేయడం జరిగిందని ఇప్పటివరకు ప్రభుత్వం ఆదేశిగా చర్యలు తీసుకోకపోవడం దారుణమని ఇకనైనా ప్రభుత్వ స్పందించి పర్యవేక్షణ కమిటీలు ఏర్పాటు చేయాలని అన్నారు.జూన్ నెల ప్రారంభమైనా ఇంకా కొన్ని ప్రారంభించని గుజ్జు పరిశ్రమలు,ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల వద్ద కాయలను సేకరించేటట్లు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.తరువాత జిల్లా ఉపాధ్యక్షులు ఉమాపతి నాయుడు.హేమలత మాట్లాడుతూ ఇప్పటికే కొన్ని ప్రారంభించిన గుజ్జు పరిశ్రమలు మెజారిటీ, ట్రేడర్స్ వద్ద తోతాపురి కాయలను లారీలలో దించుకుంటున్నారు,వీరు రైతుల వద్ద కూడా సేకరించేటట్లు తప్పక చర్యలు తీసుకోవాలని కోరారు ఉపాధి హామీని మామిడి పంటకు పూర్తి అనుసంధానం చేయాలని కోరడం జరిగింది ఇప్పటివరకు ప్రభుత్వం ఆదిశగా చర్యలు తీసుకోలేదని ఇకనైనా ప్రభుత్వ స్పందించి మామిడికాయ అనుసంధానం చేయాలని కోరారు గుజ్జు పరిశ్రమలు గత సంవత్సరం మామిడి రైతులకు ఇంకా ఇవ్వాల్సిన బకాయిలను వెంటనే ఇచ్చేటట్లు చర్యలు తీసుకుని మామిడి రైతులకు ప్రత్యేక మ్యాంగో బోర్డు ను ఏర్పాటు చేయాలని అన్నారు.పకృతి వైపరీత్యాల కారణంగా ప్రతి ఏటా నష్టపోతున్న మామిడి రైతులకు వెంటనే నష్టపరిహారం ఇప్పించి మామిడి పంటను కూడా పంటల బీమా పథకంలో చేర్చి పంటల భీమా వర్తింపజేయాలని మామిడి రైతులకు డిజిటల్ మార్కెట్లు ఏర్పాటు చేయాలని అంటే ప్రతి రైతు పండించిన పంటని డిజిటల్ మార్కెట్ ద్వారా డైరెక్ట్ గా వ్యాపారస్తుడికి అమ్మే విధంగా చర్య తీసుకొని దళారీ వ్యవస్థను నియంత్రించాలని కోరారు.మామిడి రైతులకు ఎరువులు,పురుగు మందుల తోపాటు పనిముట్లను 50 శాతం సబ్సిడీతో ఇవ్వాలిరాంపుల ఏర్పాటుకు అనుమతించిన ప్రభుత్వం గుజ్జు ఫ్యాక్టరీలలో ఇచ్చే రేటు రాంపులలో కూడా ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.15. 22-12-2025.వ తేదీన మా సంఘం ద్వారా మీకు ఇచ్చిన పది రకాల సమస్యలను వెంటనే పరిష్కార దిశగా తప్పక చర్యలు తీసుకోవాలని మామిడి రైతుల సంఘం ఉమ్మడి చిత్తూరు జిల్లా ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరుకు వినతి పత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సంజీవరెడ్డి ఉమాపతి నాయుడు. బెల్లంకొండ శ్రీనివాసులు. హేమలత. చంగల్రాయరెడ్డి త్యాగరాజురెడ్డి మోహన్ రెడ్డి జై దేవయ్య .తదితరులు పాల్గొన్నారు

# "సర్వేపల్లి" నియోజకవర్గంలో అభివృద్ధిపై గ్రామ గ్రామాన బహిరంగ చర్చకు తాను "సిద్ధం" సోమిరెడ్డి సిద్ధమా?







## నరుకూరు "ముఖాముఖి" లోమాజీమంత్రి "కాకాణి"

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం జూన్ 8

సర్వేపల్లి నియోజకవర్గంలో గ్రామ గ్రామాన జరిగిన ఆయా ప్రభుత్వాల పనితీరుపై తాను మీడియా రైతుల సమక్షంలో బహిరంగ చర్చకు సిద్ధమని మాజీ మంత్రి వైఎస్సార్సీపి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కాకాణిగోవర్ధన్ రెడ్డి సవాల్ విసిరారు.మండలంలోని నరుకూరు రిషి కళ్యాణ మండపంలో సోమవారం "ముఖాముఖి"కార్యకర్తల విస్తృత సమావేశంలో పాల్గొని మాట్లాడారు. టిడిపి "వెన్నుపోటుకు' 'రెండేళ్ల పాలనకు తూట్లు నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు తెలిపారు.చంద్రబాబు ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు అమలుపరచడంలో పూర్తిగా విఫలమైందన్నారు సూపర్ సిక్స్ ఇతర పథకాలు నెరవేరకపోగా రాష్ట్రంలో అరాచకం అవినీతి అధికమైందన్నారు ప్రజలు విసిగిపోయారని తిరిగి రాష్ట్రంలో వైకాపాలన కోరుకుంటున్నారన్నారుసర్వేపల్లి లో ఆయా ప్రభుత్వాలలో జరిగిన అభివృద్ధిపై తాను గ్రామ గ్రామాన రైతులు మీడియా సమక్షంలో ప్రత్యక్ష చర్చకు సిద్ధమని అందుకు సోమిరెడ్డి సిద్ధంగా ఉన్నాడో లేదో రుజువు చేసుకోవాలన్నారు ఈ సందర్భంగా కూటమి పాలనపై ఆయా వర్గాల ప్రతినిధులు తమతమ అభిప్రాయాలను ప్రభుత్వంపై విమర్శలు చేశారు. రాష్ట్ర మహిళా నేత పూజితమ్మ మాట్లాడుతూ కూటమిపాలనలో మహిళలకు రక్షణ లేదని మెగా డీఎస్సీలో ఉద్యోగాలు అమ్ముకున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమాలలో రాష్ట్ర వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకు లు చిల్లకూరు సుధీర్ రెడ్డి మండల అధ్యక్షు లు ఉప్పల శంకరయ్య గౌడ్ జడ్పిటిసి శేషమ్మ గూడూరు విష్ణు మోహన్ రెడ్డిమన్యం సుబ్రహ్మణ్యం గౌడ్ గౌడ్ చిరంజీవి గౌడ్ తలమంచి సురేంద్రబాబు కిషోర్ ఆయా గ్రామాల స్థానిక నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కయ్యూరు విఆర్ఓ ఆత్మహత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి



స్వర్ణసాగరం నాయుడుపేట జూన్ 08

కర్నూలు జిల్లా కయ్యూరు గ్రామ రెవెన్యూ అధికారి మహమ్మద్ హుస్సేన్ ఆత్మహత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని నాయుడుపేట మండల గ్రామ రెవెన్యూ అధికారులు డిమాండ్ చేశారు.ఏపీ అమరావతి రెవెన్యూ ఎంప్లాయిస్ జేఏసీ,ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టేటి మనోజ్ కుమార్ ఆదేశాల మేరకు డివిజన్ అధ్యక్షులుకిలివేటి రామకృష్ణ ఆధ్వర్యంలో నాయుడుపేట తహసిల్దార్ కార్యాలయం ఎదుట కర్నూలు జిల్లా కయ్యూరు గ్రామ రెవెన్యూ అధికారి మహమ్మద్ హుస్సేన్ అకాల మరణానికి సంతాపం తెలియజేసి,నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా పలువురు గ్రామ రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ కయ్యూరు వీఆర్వో మహమ్మద్ హుస్సేన్ కుటుంబానికి ఆర్థికంగా తోడ్పాటు కల్పించాలని అన్నారు. వీఆర్వో మహమ్మద్ హుస్సేన్ కుటుంబంలో అర్హులైన ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు. వీఆర్వో మహమ్మద్ హుస్సేన్ ఆత్మహత్యకు కారకులైన వారి పైన వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఏపిజిఏ నాయకులు భూదనం రమేష్ ,మండల అధ్యక్షులు పద్మనాభ రెడ్డి ,మండల కార్యదర్శి చిట్టేటి శ్రీనివాసులు,ఉపాధ్యక్షులు వీరస్వామి రెడ్డి ,జాయింటు సెక్రటరీ మురళిధర్,జేఏసీ నాయకులు,రాజా,సట్టి పోలయ్య, బి.నాగూర్ బాబు,భాగ్యలక్ష్మి నాయుడుపేట మండల గ్రామ రెవెన్యూ అధికారులు ,గ్రామ సర్వేయర్లు,గ్రామ రెవిన్యూ సహాయకులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ సాగు ప్రజల ఆరోగ్యం బాగు.

ఏఎంసీ చైర్మన్ జిఎం రాజు.



స్వర్ణ సాగరం.రామకుప్పం జూన్ 8

కుప్పం ఏఎంసి మార్కెట్ యార్డ్ లొ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కి మండల స్థాయిలో శిక్షణ శిబిరాన్ని కుప్ప వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జిఎం రాజు అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాల మేరకు ప్రకృతి వ్యవసాయ సాగును పెంచి ప్రజలకు మంచి ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించాలని ఆరోగ్యంతో పాటు ఆదాయాన్ని పెంచుకొని మెరుగుపడాలని ఆయన చెప్పారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కష్టపడి పని చేయాలని ఏలినో ప్రభావానికి గురికాకుండా ముందస్తుగా చేయవలసిన పద్ధతులు నవధాన్యాల సాగు, బీడు భూములలో డ్రాప్ ప్రూఫ్ఫింగ్ మోడల్, అర్థ చంద్రకారపు మోడల్, ప్రధాన పంటలలో అంతర పంటల సాగు విధానలపై రైతులు చేయవలసిన సాగు పద్ధతుల గురించి తెలియజేశారు. ఈ విధంగా ముఖ్యమంత్రి గారి ఆశయాలను నెరవేర్చడానికి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అధికారుల నుండి అందించడానికి సకాలంలో ముందు ఉంటామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ మండలం ఇంచార్జ్ హరి వల్లభ, ఎన్ ఎఫ్ ఎఫ్ . ఎఫ్ ఎం టి ఎస్ , ఐ సి ఆర్ పి ఎస్ , డి ఆర్ సి యజమానులు పాల్గొనడం జరిగింది.

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

## బాధ్యతలు చేపట్టిన ఎమ్మార్వో



ఉదయ్ సంతోష్

స్వర్ణ సాగరం పూతలపట్టు 08

పూతలపట్టు ఎమ్మార్వో గా బాధ్యతలు చేపట్టిన ఉదయ్ సంతోష్, ఇంతకుముందు వి కోట లో బాధ్యతలు నిర్వహించిన ఆయన బదిలీ పై పూతలపట్టుకు వచ్చారు. ఆయనకు స్వాగతం పలికిన తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది.

## ప్రతి శుక్రవారం డ్రై డే ను పాటించాలి

సి హెచ్ ఓ లక్ష్మీనారాయణ



స్వర్ణ సాగరం పూతలపట్టు 08

పూతలపట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ పోలవరం లో జరుగుతున్న ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్ కు హాజరై ప్రజలకు ఈ నెలలో జరుగు మలేరియా వ్యతిరేక మాసోత్సవల కార్యక్రమం లో మీ ఇంటి చుట్టు పక్కల మీ ఇంటి లోపల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కూలర్లు పూల కుండీలల్లో నీరు నిల్వ ఉండకుండ సుడాలని తెలిపారు ఇంటి పరిసరాలల్లో మురికి నీరు నిల్వ ఉంటే దోమలు వృద్ధి సేందుతాయని వాటి ద్వార మలేరియా వ్యాపిస్తుందని తెలిపారు నీటి నిల్వలు లేకుండ సుడాలని తెలిపారు మురికి నీరు నిల్వ ఉన్నచో అనాఫిలిస్ దోమలు వృద్ధి సేందుతాయని వాటి ద్వారానే మలేరియా వ్యాప్తి చెందుతుందని తెలిపారు అందువల్ల ప్రజలు మురికి నీరు నిల్వ లేకుండ సుడాలని తెలిపారు ప్రతి శుక్రవారం వారం డ్రై డే గ పాటించాలని తెలిపారు రాత్రి సమయం లో దోమ తెరలు వాడాలని కిటికీ లకు మెస్ లు బిగించాలని వేపాకు పొగ వేసుకోవాలని వీటి ద్వారా దోమలను నీవరించ వచోని తద్వారా దోమ పుట్టకుండా దోమ కుట్టకుండా సేయవచ్చు అని తెలిపారు ఈ కార్యకపాల్గొన్నరు ఎం ఎల్ హెచ్ పి లక్ష్మి ఆరోగ్య కార్యకర్త శిల్ప ఆశ కార్యకర్తలు తేజోవతి సుబ్బమ్మ 104 సిబ్బంది పాల్గొన్నారు

## SIR కార్యక్రమం విజయవంతానికి కృషి చేయాలి

పేరం నాగరాజు నాయుడు



స్వర్ణ సాగరం ఏర్పేడు,

ఏర్పేడు మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజు నాయుడు ఆధ్వర్యంలో సోమవారం SIRపై మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలకు SIRకార్యక్రమం ఉద్దేశ్యం, అమలు విధానం, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు.పార్టీ బలోపేతంతో పాటు SIR కార్యక్రమాన్ని ప్రతి గ్రామం, బూత్ స్థాయికి తీసుకెళ్లి విజయవంతం చేయాలని పేరం నాగరాజు నాయుడు సూచించారు. నాయకులు, కార్యకర్తలు ప్రజలకు కార్యక్రమం గురించి వివరించి వారి భాగస్వామ్యాన్ని పెంచాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పేరం ధనంజయులు నాయుడు, రెడ్డివారి గురవారెడ్డి, మండల బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బొడుగు మునిరాజా యాదవ్, శివశంకర్ రెడ్డి, పున్నారావు, మోహన్ నాయుడు, సూరి నాయుడు, క్లస్టర్ నాయకులు రాఘవేంద్ర, కృష్ణప్ప మొదలియార్ పాల్గొన్నారు.అలాగే మండలంలోని యూనిట్, బూత్, గ్రామ పార్టీ అధ్యక్షులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ↗×= కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడానికి అందరూ సమన్వయంతో పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

## విద్యుత్ కంచె బారిన పడి మహిళ మృతి

స్వర్ణసాగరం ఏర్పేడు :



ఏర్పేడు మండలం మాధవమాల గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. నారుమడిని అడవి జంతువుల నుంచి రక్షించేందుకు ఓ రైతు ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలకు తగిలి హరిజనవాడకు చెందిన గురవమ్మ అనే మహిళ మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రైతుపై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

swarna sagaram_Swarna sagaram.qxd 6/8/2026 10:20 PM Page 2



# మలేరియా రహిత సమాజం కోసం

డాక్టర్ కే పూజిత



స్వర్ణ సాగరం రామకుప్పం జూన్ 8

మండల పరిధిలోని విజలాపురం నందు మలేరియా వ్యతిరేక కార్యక్రమాన్నిడాక్టర్ కే పూజిత డాక్టర్ సాయి శ్రీమాసోత్సవాలునిర్వహించారుఈ కార్యక్రమం జూన్ 1వ తేదీ నుండి 30 తేదీ వరకు జరుగుతుందని అదేవిధంగా ఈ కార్యక్రమంలో భాగంగా మల్యాల అంతం మన పంతం మలేరియా రహిత సమాజం కోసం ఇప్పుడు మనం సాధించగలం ఇప్పుడు మనం తప్పక సాధించాలి అని ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది దీంట్లో భాగంగా వైద్య సిబ్బందిప్రజలు విజిలాపురంలోని ప్రధాన రహదారి కూడలి ఇందు మానవహారంగా ఏర్పడి మల్యాలపై అవగాహన కల్పించడం అయినది అదే విధంగా దోమలుకుట్టాకుండా చూసుకోవాలని ఇది మన అందరి బాధ్యత అని ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అదేవిధంగా ఎక్కడ నీరు నిలువ లేకుండాచూసుకోవాలని ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని ప్రజలకు అవగాహన కల్పించారు కార్యక్రమంలోహెల్త్ అసిస్టెంట్ బాలు ఎల్తేజికేటర్ ప్రమీల సిహెచ్ ఓ,లు ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లుల్యాబ్ టెక్నీషియన్లు గ్రామస్తులు పాల్గొన్నారు

# గిరిజన బాలబాలికలకు ప్రోత్సాహక బహుమతులు

యానాదుల హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీ తోడ్పాటు



నెల్లూరు స్వర్ణ సాగరం జూన్ 8

నెల్లూరు నగరము లోని జయభారత్ హిస్పిటల్ వేదికగా, 2025–26 10 వ తరగతిలో 500 మార్కులు కన్నా ఎక్కువ మార్కులు సాధించిన గిరిజన బాల బాలికలకు యానాధుల హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యములో నగదు బహుమతులు, మెమంటో నెల్లూరు ఐటిడిఎ ప్రాజెక్ట్ ఆఫీసర్ కె. శ్రీనివాసరావు చేతులమీదుగా అందించడం జరిగింది. గిరిజన బాల బాలికలను ఉద్దేశించి పిఓ మాట్లాడుతూ చదువు ద్వారానే పేదరికం నిర్మూలన జరుగుతుంది కాబట్టి బాగా చదువుకొని పెద్ద పెద్ద ఉద్యోగాలు సాధించి మీరు కూడా భావి తరాల గిరిజన బాలబాలికలకు స్ఫూర్తిగా నిలిచి వారికి మీ వంతు సహాయం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమములు మేనేజింగ్ ట్రస్ట్ రాపూరి వెంకటేశ్వర్లు, జయభారత్ హాస్పిటల్ జనరల్ మేనేజర్ గురుప్రసాద్, ట్రస్ట్ కార్యదర్శి పొట్లూరి శ్రీనివాసులు, గంధల్ల శ్రీరాములు, ఈగా రామయ్య, వేటగిరి సుధాకరరావు, రాచగిరి శ్రీనివాసులు, ముత్యం నరసింహులు, వేటగిరి మెహనరావు,కొమరగిరి ఆదిశేషయ్య తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ అనుమతి ఉన్న పురుగుమందుల దుకాణంలోనే ఎరువులు కొనండి

పురుగు మందుల షాపులు అధికారులు తనికి చేయాలి

13వార్డ్ కౌన్సిలర్ యల్లావుల సువర్ణ హరికృష్ణ



స్వర్ణ సాగరం డోర్నకల్ జూన్ 08

తొలకరి జల్లులు కురుస్తున్నవి రైతుల కల్లలో ఆనందము మొదలైంది. డోర్నకల్ మండల రైతులు ప్రభుత్వ అనుమతులు ఉన్న ఎరువుల దుకాణంలో మాత్రమే పురుగుమందులు కొనాలని 13 కౌన్సిలర్ యల్లావుల సువర్ణ హరికృష్ణ తెలిపారు. అనుమతులు లేని షాపులపై, నకిలీ మందులు అమ్మే దుకాణదారులపై పోలీసులు, వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని ఇది వరకే ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. రైతును మోసం చేస్తే తల్లిని మోసం చేసినట్టేనని రైతును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరీ మీద ఉందని రైతే దేశానికి వెన్నుముకని అలాంటి రైతుని అందరూ గౌరవించాలని నాణ్యమైన పురుగుమందులు అందించి పంట అధిక దిగుబడులకు అధికారులు పురుగుమందు షాపు యజమానులు సహకరించాలని కోరారు. పట్టణంలో రైతులను ఎవరైనా ఇబ్బంది పెట్టిన అధిక ధరలకు పురుగుమందులు అమ్మిన మండల వ్యవసాయ అధికారులకు తెలియజేయండి. డోర్నకల్ అభివృద్ధి కోసం ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని సువర్ణ హరికృష్ణ తెలియజేశారు.

# ప్రజా సమస్యల వెంటే..రెవిన్యూ శాఖా అధికారులు

– తాసిల్దార్ లోకనాథ్ లోకనాథ పిళ్ళై

శ్రీరంగ రాజపురం :స్వర్ణసాగరం: జూన్ 8 :



మండల కేంద్ర తాసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఉంటుందని, ఈ వేదిక ద్వారా వచ్చిన సమస్యలను సంబంధిత అధికారులకు అప్పజెప్పడమే కాకుండా, ప్రజా సమస్యల వెంటే.. రెవెన్యూ శాఖ సిబ్బంది పనిచేయడం జరుగుతుందని తాసిల్దార్ లోకనాథ్ పెళ్ళై తెలిపారు. సోమవారం మండల తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా పరిష్కార వేదిక రెవెన్యూ శాఖ సిబ్బందిచే జరిగింది. ఈ సందర్భంగా ప్రజల నుంచి ఆర్ టి ఐ యాక్ట్ కింద 1, మ్యూటేషన్ 2, రేషన్ కార్డు 2, దారి సమస్య 1, జననం సర్టిఫికెట్ 3, మరణం 2, అనుభవం సర్టిఫికెట్ 3, అడంగల్ అండ్ ఐబి 3, ఆధార్ అప్డేషన్ ఒకటి, ఇతర సర్టిఫికెట్లు 2, పై వాటిలో 9 సమస్యలను అక్కడికక్కడే పరిష్కారం చూపి రైతులకు వెన్నుదన్నుగా నిలిచారు. మిగిలిన వాటిని దశలవారుగా పరిష్కారం చూపుతామని వినతిదారులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ త్యాగరాజులు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు మహేష్, వీఆర్వోలు, ఇతర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# పిల్లల్లో బ్రెయిన్ డెవలప్మెంట్ కోసం ఏ ఐ ఎనేబుల్డ్ ఈసిడి స్క్రీనింగ్ పై అంగన్వాడి కార్యకర్తలకు ట్రైనింగ్








ఐరాల ప్రాజెక్టు సిడిపిఓ నిర్మల

స్వర్ణసాగరం పూతలపట్టు 08 :

ఐరాల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని పూతలపట్టు మండలంపూతలపట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఐరాల ప్రాజెక్టు ఆఫీసర్ నిర్మల పర్యవేక్షణలో అంగన్వాడీ కార్యకర్తలకు నవచేతన ఏఐ ట్రైనింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ నవ చేతన గురించి మరియు అక్క మేధస్సును అంచనా వేయడానికి ఇది మంచి అవకాశంగా భావించి వారు అభివృద్ధి చెందే విధంగా తల్లులు సహకరించేలా చూడాలని అంగన్వాడీ కార్యకర్తలకు సూచించారు. పూతలపట్టు పిహెచ్ డాక్టర్ ప్రియాంక వెయ్యి రోజులు సంరక్షణ మరియు ఆటిజం ఏ డి హెచ్ ఐ గురించి వివరించి చెప్పారు. అపోలో పీడియాట్రీషియన్ డాక్టర్ రాజేష్ పిల్లల యొక్క మైల్ స్టోన్ మరియు పిల్లల అభివృద్ధి యొక్క అంచనాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ భారతి మరి అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ నిర్లక్ష్యానికి మహిళల ఆగ్రహం.. రోడ్డెక్కిన పల్లం గ్రామస్తులు

స్వర్ణ సాగరం ఏర్పేడు :

తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం పల్లం గ్రామంలో సోమవారం మహిళలు పెద్దఎత్తున రోడ్డుపైకి వచ్చి రాస్తారోకో నిర్వహించారు. వెంకటగిరి––తిరుపతి ప్రధాన రహదారిపై ఉన్న గ్రామ బస్సు స్టాపింగ్ వద్ద ఆర్టీసీ బస్సులు నిలపడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ మహిళలు రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు.గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా ఎక్స్ప్రెస్ బస్సులతో పాటు ఇతర ఆర్టీసీ బస్సులు కూడా క్రమం తప్పకుండా ఆగేవని గ్రామస్తులు తెలిపారు. అయితే ఉచిత బస్సు పథకం అమలులోకి వచ్చిన తర్వాత చాలా బస్సులు స్టాపింగ్‌ను పట్టించుకోకుండా నేరుగా వెళ్లిపోతున్నాయని ఆరోపించారు. దీంతో ప్రతిరోజూ తిరుపతి, వెంకటగిరి తదితర ప్రాంతాలకు ఉద్యోగాలు, విద్య, వైద్యం, కార్యాలయ పనుల కోసం వెళ్లే మహిళలు, విద్యార్థులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో బస్సులు ఆగకపోవడంతో గంటల తరబడి రోడ్డుపై వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని మహిళలు వాపోయారు. పలుమార్లు ఆర్టీసీ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకుని వెంటనే వెంకటగిరి––తిరుపతి రూట్‌లో నడిచే అన్ని బస్సులు పల్లం స్టాపింగ్ వద్ద తప్పనిసరిగా ఆగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకపోతే తమ ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.మహిళల నిరసనతో కొంతసేపు రహ దారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న స్థానిక అధికారులు, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మహిళలతో మాట్లాడి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. గ్రామ ప్రజల సమస్యను వెంటనే పరిష్కరించి బస్సుల నిలుపుదల పునరుద్ధరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# భక్తిశ్రద్ధలతో ఘనంగా శ్రీశ్రీశ్రీ ఓసూరమ్మ తల్లి తిరునాళ్లు



మనుబోలు, స్వర్ణ సాగరం:

దుష్టశక్తుల నుంచి గ్రామాన్ని కాపాడుతూ, తమను కంటికి రెప్పలా కాపాడే మనుబోలు మండలంలోని గురువింద పూడి గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ ఓసూరమ్మ తల్లి వార్షిక ఉత్సవాలు ఆదివారం రాత్రి అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారి ఆశీస్సుల కోసం స్థానికులతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు.

సోమవారం రెండవ రోజు ఉత్సవాల్లో భాగంగా ఘనంగా బోనాలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారిని అత్యంత రమణీయంగా, భక్తులను కట్టిపడేసే విధంగా ప్రత్యేక అలంకారంతో అలంకరించారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులు తమ మొక్కుబడులను చెల్లించుకుని, తరించారు. భక్తుల కోలాహలంతో ఆలయ ప్రాంగణం అంతా 'ఓసూరమ్మ తల్లికి జై' అనే నినాదాలతో మార్మోగింది.అనంతరం నిర్వహించిన అమ్మవారి గ్రామోత్సవం కన్నుల పండువగా సాగింది. ఈ ఊరేగింపులో స్థానిక యువకులు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు. ముఖ్యంగా యువకులు ప్రదర్శించిన 'వీరతాళ్లు' ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తుల భక్తిభావానికి, కళా ప్రదర్శనలకు ఈ గ్రామోత్సవం నిదర్శనంగా నిలిచింది.

ఈ ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. ఆధ్యాత్మికతతో పాటు కళాత్మకతను ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాలు ఉత్సవాలకు మరింత శోభను చేకూర్చాయి.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, పలువురు ప్రముఖులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో గ్రామం సుభిక్షంగా ఉండాలని గ్రామస్తులు పొంగళ్ళు పొంగిచ్చి మొక్కులు తీర్చుకున్నారు.

# సర్వేపల్లిలో నిరంతర ప్రక్రియగా సీఎంఆర్ఎఫ్ సాయం





ఎమ్మెల్యే సోమిరెడ్డి

నెల్లూరు స్వర్ణ సాగరం జూన్ 8

నెల్లూరువేదాయపాళెంలోని కార్యాలయంలో సోమవారం 36 మందికి రూ.33.97 లక్షల విలువైన చెక్కులు అందించిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

అందించారు ఈ సందర్భంగా మాట్లాడుతూలిరెండేళ్లలో ఇప్పటి వరకు 829 మందికి రూ.7.75 కోట్లు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సాయం మంజూరైనట్లు తెలిపారులిపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరంగా మారింది. ఎన్ని దరఖాస్తులు పంపినా ఉదారంగా సాయం మంజూరు చేస్తున్నారన్నారులిగత ప్రభుత్వపాలనలో సీఎంఆర్ఎఫ్ ను పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరిగిందన్నారులిచంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యాక ప్రతి పేద కుటుంబానికి అండగా నిలిచారన్నారు

# అంగన్వాడికి ప్రభుత్వ కల్పిస్తున్న వసతులపై.. ప్రచారం కల్పించండి

– సిడిపిఓ పిజె డి శోభారాణి

శ్రీరంగరాజపురం :స్వర్ణ సాగరం: జూన్ 8:



నవ చేతన పిల్లలపై... ప్రతి అంగన్వాడీ కార్యకర్త... వారి ఎదుగుదల మానసిక దృక్పథం మెదడు పనితీరు వివిధ కోణాలను పరిశీలించి... వారి అలవాట్లు మేరకు ఆటపాట్ల ద్వారా శిక్షణ ఇవ్వాల్సి ఉందని, అలాగే అంగన్వాడి పరిధిలో కి ప్రభుత్వం కల్పిస్తున్న వసతులపై ప్రజల్లోకి తీసుకెళ్లాలని సిడిపిఓ పి జె డి శోభారాణి తెలిపారు. శనివారం మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో అంగనవాడి కార్యకర్తలకు నవచేతన ఏవే స్క్రీనింగ్ యాప్ పై శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ 0–3 వయస్సు గల పిల్లల మానసిక దృక్పథంపై పర్యవేక్షణ తప్పనిసరన్నారు.పిల్లల వృద్ధి, వారి మేధోశక్తి పై ఈ యాప్ ద్వారా నిర్ధారించవచ్చని సూచించారు. స్థానిక వైద్యాధికారుల పర్యవేక్షణలో పిల్లల మానసికం పై అధ్యయనం చేయాలని, అలాగే వారి వారి అలవాట్లు గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మంగళవారం 9 జూన్ 2026

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# కూటమి ప్రభుత్వం..రైతులను నిండా ముంచింది..

**- పండించాలన్న అధిక ఖర్చు.. ఆపై గిట్టుబాటు ధరలేక పంట రోడ్డుపాలు...**

**- రైతుల గోడు పట్టించుకోని ప్రభుత్వం వెంటనే దిగిపోవాలి**

**- మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి**

శ్రీరంగరాజపురం: స్వర్ణసాగరం: జూన్ 8 :

రాష్ట్ర రైతన్నలు ఎన్నో అంచనాల నడుమ.. కూటమి ప్రభుత్వానికి ఓటు వేసి గెలిపించారని... గెలిచి అధికారంలోకి వచ్చిన వెంటనే..రైతు పంట పండించాలన్నా సరైన విత్తనాలు తో పాటు, ఎరువుల కొనడానికి వెళ్తే.. నో స్టాక్ బోర్డులు వెలిశాయని, ఆపై కొద్ది మొత్తంలో చేతికొచ్చిన పంటను అమ్ముకోవడానికి తీరా మార్కెట్ కి వెళ్తే.. గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలం అవడంతో... చేసేదేమి లేక తీసుకొచ్చిన పంటను రోడ్డుపై పడి వేసే దుస్థితి నేడు రైతన్నలకు నెలకొందని మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి ధ్వజమెత్తారు. తన స్వగృహంలో నియోజకవర్గ నేతలతో రెండేళ్ల కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పాలనపై పలు ప్రశ్నలు లేవనెత్తారు. ఈ సందర్భంగా



మాజీ డిప్యూటీ సీఎం మాట్లాడుతూ రైతులు

అవస్థలు పడుతున్న మామిడి రైతులు ప్రభుత్వానికి కనపడలేదా..మామిడి రైతులు అంటే ఎందుకు అంత చులకన గిట్టుబాటు ధర లేక అవస్థలు పడుతున్న మామిడి రైతులను పట్టించుకోని కూటమి ప్రభుత్వంపై విమర్శలు సంధించారు.చిత్తూరు జిల్లా దేశంలోనే మామిడి పంట అత్యధికంగా పండించే జిల్లా అని, అలాంటి జిల్లాలో , సీఎం సొంత జిల్లాలో మామిడి రైతులు ప్రతిరోజు వందలాది ట్రాక్టర్లతో రోడ్లపై పడిగాపులు కాస్తుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ఎంతవరకు సబబున్నారు .ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రైతుల కష్టాలను వెంటనే పట్టించుకుని. మామిడికి గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అత్యధికంగా 30, 40 రూపాయల కూడా మామిడి ధర పలికిందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ఆరు రూపాయలు కూడా ధర పలకడం లేదన్నారు. రైతుల సంక్షేమం కోసం వెంటనే మామిడి బోర్డ్ ఏర్పాటు చేయాలని కోరారు. మామిడి రైతులను పట్టించుకోకపోతే మామిడి రైతుల పక్షాన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేస్తామని హెచ్చరించారు. రైతుల పక్షాన పోరాడేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు సంసిద్ధంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# సేవే సందేశంగా... సాని శ్రీను రాయల్ జన్మదిన వేడుకలు

**- అభిమానుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించిన సాని శ్రీను రాయల్**

**- పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమంతో శుభాకాంక్షలు తెలిపిన మిత్రులు, అభిమానులు**

స్వర్ణసాగరం తిరుపతి :

ఒక వ్యక్తి గొప్పతనం అతని వద్ద ఉన్న సంపదతో కాదు.. అతను సంపాదించుకున్న అభిమానంతో కొలుస్తారని పెద్దలు చెబుతుంటారు. అలాంటి అభిమానాన్ని సంపాదించుకున్న యువకుల్లో సాని శ్రీను రాయల్ ఒకరు. సమాజంతో మమేకమై, అందరితో ఆప్యాయంగా మెలుగుతూ, సేవా కార్యక్రమాలకు ప్రోత్సాహం అందిస్తూ ముందుకు సాగుతున్న ఆయన పట్ల ఉన్న అభిమానాన్ని ప్రత్యేకంగా చాటుకున్నారు ఆయన మిత్రులు, అభిమానులు.

**పుట్టినరోజు వేడుకలకు కొత్త అర్థం** ...సాని శ్రీను రాయల్ పుట్టినరోజు సందర్భంగా తిరుపతిలోని పాస్–మనో వికాస్ కేంద్రంలో మానసిక వికలాంగులకు మధ్యాహ్న భోజన (అన్నదాన) కార్యక్రమాన్ని నిర్వహించారు. కేక్ కటింగ్‌లు, ఆర్భాటాలకు దూరంగా ఉండి సమాజానికి ఉపయోగపడే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం విశేషం.అక్కడి లబ్ధిదారులకు ప్రేమతో భోజనం వడ్డించి వారి ఆనందంలో భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమం ద్వారా మానవత్వమే గొప్ప విలువ అనే సందేశాన్ని అందించారు.

**అభిమానాన్ని సేవ రూపంలో చాటిన మిత్రులు** ..బీసాని శ్రీను రాయల్‌పై ఉన్న అభిమానాన్ని మాటల్లో కాకుండా చేతల్లో చూపించాలని భావించిన ఆయన స్నేహితులు, అభిమానులు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సమాజంలో అవసరమైన వారికి సహాయం చేయడం ద్వారా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేయడం మరింత సంతోషాన్ని కలిగిస్తుందని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, సాను శ్రీను రాయల్ ఎప్పుడూ అందరితో కలిసిమెలిసి ఉండే వ్యక్తి అని, సామాజిక అంశాలపై స్పందిస్తూ ప్రజలకు దగ్గరగా ఉంటారని చెప్పారు.

**మనో వికాస్‌లో ఆనంద వాతావరణం** ...అన్నదాన కార్యక్రమం సందర్భంగా మనో వికాస్ కేంద్రంలో ఆప్యాయ వాతావరణం నెలకొంది. లబ్ధిదారులు భోజనం స్వీకరించి సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న మిత్రులు, అభిమానులు వారితో కొంతసేపు గడిపి ఆత్మీయంగా మాట్లాడారు.ఈ సందర్భంగా కేంద్ర నిర్వాహకులు కూడా కార్యక్రమాన్ని అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు.




**యువతకు ఆదర్శంగా సేవా దృక్పథం** ...నేటి సమాజంలో వ్యక్తిగత వేడుకలు ఆర్భాటంగా జరుపుకోవడం సాధారణంగా మారుతున్న తరుణంలో, సేవా కార్యక్రమాల ద్వారా పుట్టినరోజును జరుపుకోవడం యువతకు ఆదర్శంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు. ఒకరి పుట్టినరోజు మరొకరి ముఖంలో చిరునవ్వు నింపగలిగితే అదే నిజమైన వేడుక అని పేర్కొన్నారు.

**సాని శ్రీను రాయల్‌కు ప్రత్యేక శుభాకాంక్షలు** ...సాని శ్రీను రాయల్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, సమాజంలో మరింత మంచి పేరు ప్రతిష్ఠలు సంపాదించాలని మిత్రులు, అభిమానులు ఆకాంక్షించారు. ఆయన జీవితంలో సుఖసంతోషాలు, విజయాలు నిండాలని కోరుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# సముద్రాన్ని కాపాడుదాం -- భవిష్యత్తును భద్రపరుచుదాం!





కనిగిరి స్వర్ణ సాగరం జూన్ 08

ప్రపంచ సముద్ర దినోత్సవం సందర్భంగా సోమవారం చీరాల బీచ్‌లో గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సముద్ర పరిరక్షణ, సముద్ర కాలుష్య నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా బీచ్ పరిసరాల్లోని ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తను స్వచ్ఛంద కార్యకర్తలు తొలగించి పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా స్థానికులు, మత్స్యకారులు, పర్యాటకులకు సముద్రాల్లో ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు.సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను ఉపయోగించాలని గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు పిలుపునిచ్చారు.సముద్ర జీవుల సంరక్షణ, పర్యావరణ సమతుల్యత కోసం సముద్రాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గుడ్ హెల్ప్ ఫౌండేషన్ సభ్యులు,స్వచ్ఛంద కార్యకర్తలు, స్థానిక యువత, పర్యాటకులు పాల్గొన్నారు.

# కమనీయం శ్రీనివాస కళ్యాణం





స్వర్ణసాగరం కందుకూరు

ప్రకాశం జిల్లా కందుకూరు మండలం కొండముడుసుపాలెం గ్రామంలో వెలసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న చెన్నకేశవ స్వామి వారి దేవస్థానంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాస కళ్యాణ మహోత్సవం కమనీయంగా రమణీయంగా నిర్వహించారు. వైఖానస ఆగమ ప్రవర బృందావనం యోగానంద లక్ష్మీనరసింహా చార్యులు శ్రీ వైఖానస ఆగమోక్తంగా శ్రీవారి కళ్యాణ ఘట్టములను వివరిస్తూ విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనం,కన్యావరణం,కంకణ ధారణ, మాంగళ్య యజ్ఞోపవీత ధారణలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. వాకాణి శ్రీనివాసాచార్యులు,విజయలక్ష్మి,హేమంత్ కుమార్,తేజోవతి, రామాచార్యులు,అంజలీదేవి దంపతులు కన్యాదాతలుగా వ్యవహరించారు. కళ్యాణ మహోత్సవంలో వాకాని కృష్ణ ప్రసాదాచార్యులు,లక్ష్మీకుమారి,అభ్యుదయ,గాయత్రి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులకు స్వామివారి తలంబ్రాలను,తీర్థ ప్రసాదములను పంచిపెట్టారు అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

# "జ్ఞాన దీపాలు " పుస్తక ఆవిష్కరణలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



చిత్తూరు కలెక్టరేట్: (శ్రీరంగరాజపురం) స్వర్ణసాగరం: జూన్ 8 :

తెలుగు సాహిత్య,సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో ముద్రించిన "జ్ఞాన దీపాలు"అనే పుస్తకావిష్కరణను చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆవిష్కరించారు. చిత్తూరు కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆ సమితి అధ్యక్షులు తులసినాదం నాయుడు, కార్యదర్శి పుష్ప, కోశాధికారి పైనేని మురళి, సురేష్, తులసి, తదితరులు పాల్గొనడం జరిగింది.

# దివ్య ఖురాన్ బుక్స్ పంపిణి



కనిగిరి స్వర్ణ సాగరం జూన్ 08

నూర్ బాషా దూదేకుల సంఘం తరుపున తెలుగు దివ్య ఖురాన్ బుక్స్ పంపిణీ కార్యక్రమం భాగంగా సోమవారం కనిగిరి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ పి. శ్రీధర్ గారిని హృదయపూర్వకంగా కలిసిన నూర్ భాషా దూదేకుల సంఘం కనిగిరి నియోజకవర్గం అధ్యక్షులు. ప్రొద్దుటూరి బాజీ. షేక్ అబ్దుల్ సమద్, దివ్య ఖురాన్ అందజేయడం జరిగింది.

# ఘనంగా 'దద్దాల సాయి ప్రణవి' జన్మదిన వేడుకలు

**-దద్దాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో**

**100 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ**



కనిగిరి స్వర్ణ సాగరం జూన్ 08

కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పెద్ద కుమార్తె దద్దాల సాయి ప్రణవి జన్మదిన వేడుకలు సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం దద్దాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 100 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# పోలీస్ శాఖ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుంది

**ఎస్పీ శరత్ చంద్ర పవార్**



నల్లగొండ:స్వర్ణసాగరం.జూన్ 08:

జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్,బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి సమస్యను విన్నారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులు తమ సమస్యలను ఎస్పీ శరత్ చంద్రపవార్ దృష్టికి తీసుకువచ్చారు.ప్రతి ఫిర్యాదును పరిశీలించారు, సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి కేసుల పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. బాధితులకు చట్టపరమైన న్యాయం అందేలా తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు.భూమి వివాదాలు,కుటుంబ కలహాలు, మోసపూరిత వ్యవహారాలు,దాడులు, వేధింపులు తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. ప్రతి కేసును నిష్పక్షపాతంగా విచారించి, బాధితులకు న్యాయం జరిగేలా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం నిర్భయంగా పోలీస్ శాఖను ఆశ్రయించాలని,పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు.

swarna sagaram_Swarna sagaram.qxd 6/8/2026 10:20 PM Page 4



# “నవ చేతన” యాప్ పై అంగన్వాడీలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం



**మనుబోలు, స్వర్ణ సాగరం:**

మనుబోలు మండలంలోని అంగన్‌వాడీ టీచర్లకు ఆరోగ్యశాఖ ఐసీడీఎస్ అధికారిని వి. విజయలక్ష్మీ ఆధ్వర్యంలో సోమవారం మనుబోలు ప్రభుత్వ పాఠశాల వేదికగా “నవ చేతన” అని ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా వి. విజయలక్ష్మీ మాట్లాడుతూ 'నవచైతన' అనే కొత్త యాప్ గురించి వివరించారు. పుట్టిన బిడ్డ నుంచి ఆరు సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఈ యాప్ ద్వారా స్క్రీనింగ్ నిర్వహించి, వారి ఎదుగుదల, కంటి చూపు, నడక, మాటతీరులో ఏవైనా లోపాలు ఉన్నాయేమో ముందుగానే గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకునేలా ఈ శిక్షణ ఇస్తున్నారు.” అనంతరం మండల వైద్య అధికారి సయ్యద్ మోహిసిన్ సుల్తానా మాట్లాడుతూప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఏఐ ఎనేబుల్డ్ ఈసీడీ' స్క్రీనింగ్ కార్యక్రమంపై అంగన్‌వాడీ టీచర్లకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 0 నుంచి 6 సంవత్సరాల వయస్సు కలిగిన పిల్లల ఆరోగ్యం, ఎదుగుదలపై అంగన్‌వాడీ టీచర్లు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఇప్పటివరకు కేవలం ఆరోగ్య శాఖ సిబ్బంది మాత్రమే నిర్వహిస్తున్న ఈ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని, ఇకపై అంగన్‌వాడీ టీచర్లు కూడా 'నవ చైతన్య' యాప్ ద్వారా చేపట్టనున్నారని తెలిపారు.

ఈ శిక్షణలో ప్రధానంగా '4-డీస్' (4ఙం) - అంటే పుట్టుకతో వచ్చే లోపాలు, పోషకాహార లోపాలు, వ్యాధులు మరియు పిల్లల ఎదుగుదలలో కలిగే జాప్యం వంటి అంశాలపై టీచర్లకు అవగాహన కల్పించారు.పిల్లల్లో ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉన్నా, ఈ యాప్ ద్వారా గుర్తించి వెంటనే నోటిఫై చేయాలని టీచర్లకు స్పష్టం చేశారు. ఇలా సేకరించిన సమాచారం నేరుగా నెల్లూరు జిల్లాలోని 'డైస్' కేంద్రానికి అందుతుందని, తద్వారా అవసరమైన చికిత్సను తక్షణమే అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఒకవేళ చికిత్సకు మించి రీహాబిలిటేషన్ అవసరమైతే, వెంకటాచలంలోని కాంపోజిట్ రీజినల్ సెంటర్‌కు రిఫర్ చేయనున్నట్లు ఆమె వెల్లడించారు.మొత్తంగా, క్షేత్రస్థాయిలో ఉన్న అంగన్‌వాడీ టీచర్లు మరింత చురుకుగా పనిచేస్తూ, చిన్నారుల ఆరోగ్య సమస్యలను ప్రాథమిక దశలోనే గుర్తించేలా ఈ శిక్షణ దోహదపడుతుందని వైద్య అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్. ఆదినారాయణమ్మ, బి. పద్మజ మండలంలోని అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# డీజిల్ గోల్‌మాల్ లేదంటూ స్పష్టీకరణ,

### స్వర్ణసాగరం పత్రిక కథనంపై వివరణ ఇచ్చిన పంచాయతీ కార్యదర్శి హరిప్రియ,

### డీజిల్ కొనుగోలుకు పూర్తి బిల్లులు ఉన్నాయని వెల్లడి

### ఇంటి పన్నుల వసూళ్లు పూర్తిగా ఆన్‌లైన్‌లోనే జరుగుతున్నాయని స్పష్టం,



**స్వర్ణసాగరం -తొట్టంబేడు,**

తొట్టంబేడు పంచాయతీ పరిధిలోని సచివాలయం-2లో డీజిల్ గోల్‌మాల్, ఇంటి పన్నుల వసూళ్లలో అక్రమాలు జరుగుతున్నాయంటూ స్వర్ణసాగరం పత్రికలో ప్రచురితమైన వార్తా కథనానికి పంచాయతీ కార్యదర్శి హరిప్రియ సోమవారం వివరణ ఇచ్చారు. మండల ఎంపీడీవో సురేంద్రనాథ్ ఆదేశాల మేరకు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె పలు అంశాలపై స్పష్టతనిచ్చారు.చెత్త సేకరణకు వినియోగించే ట్రాక్టర్‌కు డీజిల్ కొనుగోలు కోసం పంచాయతీ సిబ్బంది హరీష్‌కు ఫోన్‌పే ద్వారా రూ.1,000 పంపినట్లు తెలిపారు. ఆ మొత్తానికి సంబంధించిన డీజిల్ పూర్తిగా కొనుగోలు చేసి ట్రాక్టర్‌కు వినియోగించామని, రూ.500 మాత్రమే డీజిల్ పోసి మిగిలిన మొత్తాన్ని స్వాహా చేశారనే ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదన్నారు. దీనికి సంబంధించిన అసలు బిల్లు తమ వద్ద ఉందని, మీడియా ప్రతినిధులకు కూడా చూపించినట్లు వెల్లడించారు.డీజిల్ కొనుగోలు ప్రక్రియ పంచాయతీ సిబ్బంది హరీష్ ద్వారానే జరిగిందని, అతనిపై ఇప్పటివరకు ఎలాంటి ఫిర్యాదులు లేదా ఆరోపణలు నమోదు కాలేదని పేర్కొన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా అక్రమాలు జరిగాయంటూ ప్రచారం చేయడం సరికాదన్నారు.ఇంటి పన్నులు, కొలతలు, మ్యుటేషన్ తదితర సేవలకు సంబంధించిన వివరాలన్నీ గత రెండేళ్లుగా 'స్వర్ణ పంచాయతీ' ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా నమోదు అవుతున్నాయని తెలిపారు. ఇంటి పన్నుల చెల్లింపులు, మ్యుటేషన్ ఫీజులు నేరుగా ప్రభుత్వ ఖాతాలకు ఆన్‌లైన్ లేదా చలానా రూపంలో జమ అవుతున్నాయని, నగదు లావాదేవీలకు అవకాశం లేదని స్పష్టం చేశారు.పంచాయతీలో ఏవైనా సమస్యలు లేదా అనుమానాలు ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి అధికారులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని హరిప్రియ తెలిపారు. వార్తా కథనాలు ప్రచురించే ముందు సంబంధిత అధికారుల అభిప్రాయాలు, వివరణలు కూడా తీసుకుంటే ప్రజలకు పూర్తి వాస్తవాలు తెలుస్తాయని ఆమె సూచించారు.

# హామీలతో నమ్మించి, ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వం







### హామీలకు వెన్నుపోటు నిరసనగా నల్ల బెలూన్లు ఎగరేసి, ఫ్లకార్డ్స్ తో నినాదాలు చేసిన పార్టీ శ్రేణులు

### చంద్రబాబు మోసాలపై అవగాహనా సమావేశంలో దద్దాల నారాయణ యాదవ్

**కనిగిరి స్వర్ణ సాగరం జూన్ 08**

అధికారంలోకి రావడానికి ఎన్నికల సమయంలో సాధ్యం కానీ హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం రెండేళ్లు గడిచినా ఒక్క హామీని కూడా పూర్తిగా అమలుచేయలేదని వైఎస్సార్సీపీ కనిగిరి నియోజకవర్గం ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ధ్వజమెత్తారు. వైఎస్సార్సీపీ అధినేత,మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు,ప్రకాశం జిల్లా పార్టీ అధ్యక్షులు,దర్శి శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి పిలుపుమేరకు కనిగిరి స్థానిక పార్టీ కార్యాలయంలో



నియోజకవర్గ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం చంద్రబాబు మోసాలపై అవగాహనా సమావేశం ఏర్పాటు చేశారు.ముందుగా ఎన్నికల హామీలను కూటమి ప్రభుత్వం విస్మరించిందని ఆరోపిస్తూ వైఎస్సార్‌సీపీ చేపట్టిన “చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు” నిరసన కార్యక్రమాల్లో భాగంగా ఫ్లకార్డ్స్ తో నినాదాలు చేసి నల్ల బెలూన్లను ఎగరవేశారు. అనంతరం దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ డిఎస్సీలో అడ్డగోలుగా ఉద్యోగాలు ఇచ్చారని మండిపడ్డారు.కూటమి పాలనలో వైసీపీ నాయకులు, కార్యకర్తల తో పాటు రాష్ట్ర ప్రజలు మోసాలు, అక్రమాలు,అబద్దాలు,అన్యాయాలు, దౌర్జన్యాలకు అక్రమ అరెస్టులకు గురవుతూనే ఉన్నారన్నారు.రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో దేశంలోనే జగనన్న నెంబర్ వన్ అని కొనియాడారు.కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దు అని, ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని ప్రతి వార్డుకు ప్రతి గ్రామానికి వస్తానని దద్దాల నారాయణ యాదవ్ పార్టీ కార్యకర్తలు, నాయకులు భరోసానిచ్చారు.వా×= పట్ల అందరూ అవగాహనగా ఉండాలన్నారు. కనిగిరిలో పార్టీ జెండా ఎగరవేసి జగన్ అన్నకి గిఫ్ట్ గా ఇద్దామని కార్యకర్తలు,నాయకులకు ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మోసాలను ఎండగట్టారు.వచ్చే ఎన్నికల్లో అందరమూ కలిసికట్టుగా పనిచేసి కనిగిరి లో నియోజకవర్గంలో దద్దాల నారాయణ యాదవ్ గారిని గెలిపించి, జగనన్న ను ముఖ్యమంత్రి చేసుకుందాం అన్నారు.ఈ కార్యక్రమంలో షేక్ అబ్దుల్ గఫార్,మడతల కస్తూరి రెడ్డి,గాయం సావిత్రి, పులి శాంతి,వైసీపీ రాష్ట్ర ఎస్సి సెల్ కార్యదర్శి కటికల వెంకటరత్నం,నియోజకవర్గం అంగన్వాడీ వింగ్ అయిమల్ల నాగమణి,ఇండ్ల భాను,పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# విజయలక్ష్మి థియేటర్‌లో కమ్మిల సీట్లతో ప్రేక్షకుల అవస్థలు,






### 430 సీట్లలో ఉండగా దాదాపు 40 సీట్లు వినియోగానికి పనికిరాని స్థితి

### ఆన్‌లైన్‌లో టికెట్లు బుక్ చేసిన వారికి తీవ్ర ఇబ్బందులు

### వెంటనే మరమ్మతులు చేపట్టాలని ప్రేక్షకుల డిమాండ్,

**స్వర్ణసాగరం- శ్రీకాళహస్తి,**

శ్రీకాళహస్తిలోని విజయలక్ష్మి థియేటర్‌లో ప్రేక్షకులు తీవ్ర అసౌకర్యాలను ఎదుర్కొంటున్నారు. థియేటర్‌లో మొత్తం 430 సీట్లు వరకు ఉండగా, వాటిలో కనీసం 40కి పైగా సీట్లు కమ్మిలతో ఉండి కూర్చోవడానికి అనువుగా లేవని ప్రేక్షకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆన్‌లైన్‌లో ముందస్తుగా టికెట్లు బుక్ చేసుకుని కుటుంబ సభ్యులు, చిన్నారులతో కలిసి సినిమా చూడడానికి వచ్చిన వారు సీట్లు దెబ్బతిన్నాయని గుర్తించి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ విషయమై థియేటర్ సిబ్బందిని ప్రశ్నిస్తే, “సీట్లు ఇటీవలే విరిగిపోయాయి, త్వరలో మరమ్మతులు చేస్తాం” అని సమాధానం చెబుతున్నారని ప్రేక్షకులు చెపుతున్నారు. అయితే, దెబ్బతిన్న సీట్లకు మరమ్మతులు చేపట్టకుండా వాటినే ఆన్‌లైన్ బుకింగ్‌లో అందుబాటులో ఉంచడం వల్ల ప్రజలు నష్టపోతున్నారని ఆరోపిస్తున్నారు.పనికిరాని సీట్లను తాత్కాలికంగా ఆన్‌లైన్ బుకింగ్ జాబితా నుంచి తొలగించి, మరమ్మతులు పూర్తయ్యాక మాత్రమే అందుబాటులో ఉంచాలని ప్రేక్షకులు కోరుతున్నారు. కేవలం ఆదాయం కోసం ప్రేక్షకుల సౌకర్యాలను నిర్లక్ష్యం చేయడం తగదని వారు విమర్శిస్తున్నారు. థియేటర్ నిర్వహణపై సంబంధిత అధికారులు దృష్టి సారించి, ప్రేక్షకుల భద్రత మరియు సౌకర్యాల పరిరక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# విద్యార్థుల ఆరోగ్యానికి పోషకాహారమే పునాది,

### జెడ్పీహెచ్ బాలుర ఉన్నత పాఠశాలలో కుక్ కమ్ హెల్పర్లకు ప్రత్యేక శిక్షణ

### ఆహార భద్రత, ఫోర్టిఫైడ్ ఆహార వినియోగంపై అవగాహన

### వంటల పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు,

**స్వర్ణసాగరం- శ్రీకాళహస్తి,**



విద్యార్థుల ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు పోషకాహారం కీలకమనే లక్ష్యంతో శ్రీకాళహస్తి మండలంలోని జెడ్పీహెచ్ బాలుర ఉన్నత పాఠశాలలో కుక్ కమ్ హెల్పర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. విజయవాహిని చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, టాటా ట్రస్ట్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోషకాహారం, ఆహార భద్రత, ఫోర్టిఫైడ్ ఆహార పదార్థాల వినియోగంపై సమగ్ర అవగాహన కల్పించారు.కార్యక్రమానికి ఎంఈఓ-1 ఆర్. భువనేశ్వరి, ఎంఈఓ-2 ఎ. బాలయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. వెంకటయ్య ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడం ప్రతి కుక్ కమ్ హెల్పర్ బాధ్యత అని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన పథకం ద్వారా అందించే ఆహారం పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు.టాటా ట్రస్ట్ ప్రోగ్రామ్ అసోసియేట్లు వి. లక్ష్మి, వరలక్ష్మి శిక్షణ నిర్వహించి సమతుల ఆహారం, పోషకాహార లోపాలు, రక్తహీనత నివారణ, ఫోర్టిఫైడ్ బియ్యం, అయోడైజ్డ్ ఉప్పు వినియోగం, పరిశుభ్రత, ఆహార భద్రత వంటి అంశాలపై సవివరంగా అవగాహన కల్పించారు.అనంతరం కుక్ కమ్ హెల్పర్లతో నిర్వహించిన వంటల పోటీలు ఆకట్టుకున్నాయి. పాల్గొన్న వారు వివిధ రకాల పోషకాహార వంటకాలను తయారు చేసి ప్రదర్శించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆరుగురు విజేతలకు బహుమతులు అందజేశారు.శిక్షణలో పాల్గొన్న కుక్ కమ్ హెల్పర్లు కార్యక్రమంపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, విద్యార్థులకు మరింత నాణ్యమైన పోషకాహారాన్ని అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, కుక్ కమ్ హెల్పర్లు, అధికారులు పాల్గొన్నారు.

# వీఆర్వో మహమ్మద్ హుస్సేన్ ఆత్మహత్యకు నిరసన..

### మనుబోలులో రెవెన్యూ ఉద్యోగుల ధర్నా

**మనుబోలు, స్వర్ణ సాగరం :**



అధికారుల వేధింపుల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వీఆర్వో మహమ్మద్ హుస్సేన్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ, సోమవారం మనుబోలు రెవెన్యూ కార్యాలయం వద్ద వీఆర్వోలు నిరసన కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చేపట్టిన ఈ ధర్నాలో పలువురు వీఆర్వోలు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వీఆర్వో సంఘ నాయకులు నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ, అధికారులు మానవతా దృక్పథం లేకుండా వీఆర్వోలను వేధిస్తున్నారని తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అనవసరమైన టార్గెట్లను నిర్దేశించి, వాటిని పూర్తి చేయాలంటూ ఒత్తిడికి గురి చేయడం వల్లే మహమ్మద్ హుస్సేన్ ఆత్మహత్య చేసుకున్నారని ఆయన ఆరోపించారు. ఒక కుటుంబానికి ఆధారమైన యజమాని చనిపోతే ఆ కుటుంబం ఎదుర్కొనే ఇబ్బందులను కనీసం ఆలోచించకుండా, అధికారులు వ్యవహరిస్తున్న తీరు అమానవీయమని పేర్కొన్నారు.మహమ్మద్ హుస్సేన్ కుటుంబానికి తగిన న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు. అనంతరం, సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ ఈ. రమాదేవికి అందజేశారు.ఈ నిరసన కార్యక్రమంలో వీఆర్వో సంఘం నాయకులు నాగార్జున్ రెడ్డి, గుణశేఖర్, నాగేశ్వరరావు, శ్రీనివాసులు, మురళీధర్, రాకేష్, మరో శ్రీనివాసులు మరియు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

# గీతు మోహన్‌దాస్ యాక్షన్ అవతార్.. యశ్ టాక్సిక్ బీటీఎస్ వీడియో అదిరిందంతే



కన్నడ, తెలుగు పాన్ ఇండియా ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో ఒకటి టాక్సిక్ ట్యాగ్‌లైన్‌తో వస్తోన్న ఈ చిత్రంలో కన్నడ స్టార్ హీరో యశ్ లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. యశ్ 19వ చిత్రంగా వస్తోన్న టాక్సిక్‌కు పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ గీతు మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. సినిమా అప్‌డేట్ కోసం ఎదురుచూస్తున్న వారికి అదిరిపోయే వార్తను గ్లింప్స్ రూపంలో అందించారు మేకర్స్.తెలుగు వార్తలు గీతు మోహన్ దాస్‌కు బర్త్ డే విషెస్ తెలియజేస్తూ డైరెక్టర్‌గా ఆమెలోని యాక్షన్ అవతార్‌ను ప్రేక్షకులకు చూపిస్తూ బీటీఎస్ వీడియోను షేర్ చేశారు. యశ్ అండ్ టీంపై వచ్చే స్టైలిస్ యాక్షన్ ఎపిసోడ్‌ను ఎలా డిజైన్ చేసిందో బీటీఎస్‌వీడియో హింట్ ఇచ్చేస్తుంది. గీతు మోహన్ దాస్ సెట్స్‌లో యాక్షన్ సీన్లను వివరిస్తున్న తీరు టాక్సిక్‌లో యశ్‌లోని నయా స్టైలిష్ అవతార్‌ను చూపించబోతున్నట్టు అర్థమవుతోంది. మొత్తానికి గ్లోబల్ బాక్సాఫీస్‌ను షేక్ చేయాలని గట్టిగానే ఫిక్సయినట్టు తాజా వీడియో చెబుతోంది. ఈ మూవీని కేవీఎన్ ప్రొడక్షన్స్‌పై వెంకట్ కే నారాయణ తెరకెక్కిస్తున్నారు. లేడీ సూపర్ స్టార్ నయనతార, కియారా అద్వానీ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు.టాక్సిక్ చిత్రంలో బాలీవుడ్ భామలు హ్యూమా ఖురేషి, టారా సుటారియా కీ రోల్స్‌లో నటిస్తుండగా.. అక్షయ్ ఒబెరాయ్ మరో కీలక పాత్ర పోషిస్తున్నాడు. కేజీఎఫ్ ఫ్రాంఛైజీ తర్వాత యశ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్టుపై అంచనాలు భారీగానే ఉన్నాయి.

## ఆగస్టు 7న 'కొరియన్ కనకరాజు' రిలీజ్? వరుణ్ తేజ్ మూవీపై ఆసక్తి పెంచుతున్న కొత్త అప్‌డేట్స్!




మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా దర్శకుడు మేర్లపాక గాంధీ తెరకెక్కిస్తున్న క్రేజీ ఎంటర్‌టైనర్ 'కొరియన్ కనకరాజు'పై ప్రేక్షకుల్లో రోజురోజుకూ ఆసక్తి పెరుగుతోంది. వినూత్నమైన కాన్సెప్ట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం ఇప్పటికే విడుదలైన టీజర్, ప్రమోషనల్ కంటెంట్‌తో మంచి బజ్‌ను సొంతం చేసుకుంది. ఇప్పుడు ఈ సినిమాకు సంబంధించిన తాజా అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సినీ వర్గాల సమాచారం ప్రకారం, 'కొరియన్ కనకరాజు' చిత్రాన్ని 2026 ఆగస్టు 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అధికారిక ప్రకటన రావాల్సి ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఈ రిలీజ్ డేట్ ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. అంతేకాకుండా జూన్ మూడో వారంలో ఈ చిత్రానికి సంబంధించిన మరో ప్రత్యేక గ్లింప్స్‌ను విడుదల చేసే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించగా, కొత్త గ్లింప్స్‌తో సినిమాపై మరింత ఆసక్తి పెంచాలని చిత్రబృందం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన యువ నటి రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తోంది. తాజా తరం ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా కామెడీ, యాక్షన్, ఎమోషన్ అంశాల సమ్మేళనంగా సినిమా రూపొందుతున్నట్లు టాక్ వినిపిస్తోంది.



# చిత్ర పరిశ్రమలో ఇంకా వివక్ష ఉంది.. కాజల్ షాకింగ్ కామెంట్స్

అందం, ఐశ్వర్యం, ఆనందం, ఆసక్తి, ఆకర్షణ, నిరాకరణ, సంతృప్తి, అసంతృప్తి, ఆవేదన అన్నీ కలగలిపిన పరిశ్రమ సినిమా. ఇక్కడ ప్రతిభ, అదృష్టాలను పరీక్షించుకుని ఉన్నంత స్థాయికి చేరుకున్న వారు ఎందరో. తమ కలలను పండించుకోవడానికి నిరంతరం శ్రమిస్తున్నా వారు ఉన్నారు. అదే సమయంలో వివక్ష గొంతెత్తే వారు ఉంటూనే ఉన్నారు. అలాంటి వారిలో ఇప్పుడు కాజల్ అగర్వాల్ చేరారు. లక్ష్మీకల్యాణం అనే తెలుగు చిత్రంతో కథానాయికిగా ఎంట్రీ ఇచ్చారు. ఆ తరువాత వరుసగా అవకాశాలను అందుకుంటూ అగ్ర కథానాయిక స్థాయికి చేరారు. కాజల్ బిజీగా ఉన్న తరుణంలోనే పెళ్లి చేసుకుని సంసార జీవితంలోకి ప్రవేశించారు. అలా ఒక బిడ్డకు తల్లి కూడా అయినా ఈ ఉత్తరాది భామ మళ్లీ నటనపై దృష్టి పెట్టారు. కాజల్ తాజాగా నటించిన ది ఇండియా స్టోరీ చిత్రం జూలై 24న తెరపైకి రానుంది. కమలహాసన్‌తో కలిసి నటించిన ఇండియన్--3 చిత్రం విడుదల కావలిసి ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో కాజల్ సందర్భం వచ్చినప్పుడల్లా గ్లామర్ ను ప్రదర్శిస్తూ అవకాశాల వేటలో పడుతున్నారు. తాజాగా చిత్రపరిశ్రమలో వివక్ష గురించి ఒక ఇంటర్వ్యూలో తన ఆవేదనను వ్యక్తం చేశారు. పారితోషికం విషయంలో ఆడ, మగ మధ్య వివక్ష లేదని చెప్పలేను కానీ ఈ పరిస్థితి మారాలి. సినిమా ఇప్పుడు కార్పొరేట్‌గా మారిపోతోంది. అయినా ఆడ, మగ మధ్య పారితోషికం విషయంలో వివక్ష కొనసాగుతూనే ఉంది. నాకు దక్షిణాది చిత్ర పరిశ్రమపై ఆసక్తి ఎక్కువ. నాకు అక్కడ లేని సౌకర్యం దక్షిణాది చిత్ర పరిశ్రమలో కలుగుతుందని కాజల్ అగర్వాల్ పేర్కొన్నారు.

# నా ఆలోచనా విధానాన్ని వాళ్లు అర్థం చేసుకోలేదు..

## హాట్ టాపిక్‌గా కంగనా రనౌత్ కామెంట్స్



ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా వచ్చి సినీ ఇండస్ట్రీలో నిలదొక్కుకోవడమంటే చాలా కష్టమని తెలిసిందే. అందులోనా ప్రత్యేకించి సినీ పరిశ్రమలో రాణించాలనుకునే అమ్మాయిలు ఎన్నో కష్టాలను అధిగమిస్తే కానీ సక్సెస్‌ను అందుకోలేరు. అలా సక్సెస్‌ఫుల్‌గా స్టార్‌డమ్ సంపాదించుకోవడమే కాదు రాజకీయాల్లోకి కూడా ఎంట్రీ చట్టసభల్లోకి అడుగుపెట్టింది బాలీవుడ్ భామ కంగనారనౌత్. ఇండస్ట్రీలో ముక్కుసూటితనంతో మొహమాటం లేకుండా ఏ విషయాన్నైనా కుండబద్దలు కొట్టే అతికొద్ది నటీమణుల్లో టాప్‌లో ఉంటుంది కంగనారనౌత్. ప్రస్తుతం భారత్ భాగ్య విధాత సినిమాలో నటిస్తోంది కంగనా. ఈ మూవీ ట్రైలర్‌కు మంచిస్పందన వస్తోంది. ఈ సందర్భంగా ఓ చిట్ చాట్ సెషన్‌లో తన వ్యక్తిగత జీవిత ప్రయాణం, ప్రొఫెషనల్ జర్నీ, సినిమా గురించి కంగనారనౌత్ పలు విషయాలు షేర్ చేసుకుంది. తన తల్లిదండ్రులు తన ఆలోచన విధానాన్ని అర్థం చేసుకోలేదంటూ కెరీర్ తొలినాళ్లకు సంబంధించిన విషయాన్ని షేర్ చేసుకుంది. తాను ఇండస్ట్రీకి 16, 17 ఏండ్ల వయస్సులో ఎంట్రీ ఇచ్చానని.. ఆ తర్వాత క్వీన్, తను వెడ్స్ మను చిత్రాల్లో మంచి సక్సెస్ అందుకున్నానని చెప్పింది. అయితే తాను మంచి స్టార్‌డమ్ సంపాదించినప్పటికి ఎల్లప్పుడూ తన ఎదుగుదల ఇండస్ట్రీలో తన చుట్టూ ఉన్నవారికి నష్టం కలిగించకూడదని నమ్మానని చెప్పింది కంగనా. తన సక్సెస్‌తోపాటు ఇతరులను కూడా ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలనే కోరిక తనకు ఎప్పుడూ ఉండేదని, ఈ నమ్మకం సిల్వర్ స్క్రీన్‌పై, స్క్రీన్ వెనుక తన నిర్ణయాలను ప్రభావితం చేస్తూనే ఉందని చెప్పుకొచ్చింది కంగనా రనౌత్. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.



# నాగచైతన్య వృషకర్మ నుంచి క్రేజీ న్యూస్.. భారీ మొత్తం పలికిన శాటిలైట్ రైట్స్..!

తండేల్ తర్వాత అక్కినేని నాగచైతన్య కాంపౌండ్ నుంచి వస్తున్న ప్రాజెక్ట్ 'వృషకర్మ' . ఈ మూవీకి విరూపాక్ష ఫేం కార్తీక్ దండు దర్శకత్వం వహిస్తున్నాడు. మైథలాజికల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో లక్కీ భాస్కర్ ఫేం మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది..వార్తాపత్రిక చందా 2026 డిసెంబర్‌లో ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి నెట్టింట రౌండప్ చేస్తోంది. వృషకర్మ శాటిలైట్‌రైట్స్‌ను పాపులర్ టీవీ ఛానల్ జీ తెలుగు దక్కించుకున్నట్టు సమాచారం. జీ తెలుగు భారీ మొత్తానికి వృషకర్మ శాటిలైట్ రైట్స్‌ను కొనుగోలు చేసినట్టు ఇన్‌సైడ్ టాక్. దీనికి సంబంధించి త్వరలోనే అధికారిక ప్రకటన కూడా చేయనున్నారట మేకర్స్.తెలుగు వార్తలు వృషకర్మ లో 'లాపతా లేడీస్' ఫేం స్పర్శ్ శ్రీవాస్తవ విలన్‌గా కనిపించనుండటంతో.. ఇంతకీ క్రేజీ యాక్టర్‌ను డైరెక్టర్ కార్తీక్ దండు ఎలాంటి పాత్రలో చూపించబోతున్నాడన్నది మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర సినీచిత్ర, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై స్టార్ డైరెక్టర్ సుకుమార్ బీవీఎస్ఎన్ ప్రసాద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి అజనీష్ బి.లోక్‌నాథ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.